
మరింత నిబద్ధత, కృతనిశ్చయంతో ప్రజలకు సేవ చేస్తా..

2 లో..

తెలుగు దినపత్రిక
RNI APTEL/1999/00110
# కబురు
KABURU TELUGU DAILY

ఇదండీ..కబురు..




కేంద్రంలో మార్పునకు శ్రీకారం చుట్టారట!

సంపుటి : 23 సంచిక : 14 | శుక్రవారం డిసెంబర్ 27 2024 | ఎడిటర్: శివకుమార్ గౌడ్ | పేజీలు 8 | వెల-5

## సంధ్య థియేటర్ ఘటనను ప్రభుత్వం రాజకీయం చేస్తోంది

కబురు న్యూస్,హైదరాబాద్ డిసెంబర్ 26:

సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనలో తీవ్రంగా గాయపడి కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలుడు శ్రీతేజ్‌ను గురువారం భారాస నేతలు పరామర్శించారు. ఎమ్మెల్యేలు హరీశ్‌రావు, వివేకానంద, బండారు లక్ష్మారెడ్డి, సీనియర్ నేతలు ఎర్రబెల్లి దయాకర్‌రావు, శ్రీనివాస్‌గౌడ్, నవీన్ రావు తదితరులు ఆసుపత్రికి చేరుకుని బాలుడి ఆరోగ్య పరిస్థితిపై వైద్యులు, కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని ప్రకటించారు. "శ్రీతేజ్‌కు మెరుగైన వైద్యం అందిస్తున్నట్టు కిమ్స్ డాక్టర్లు చెప్పారు. బాలుడు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నాం. శ్రీతేజ్ తండ్రి భాస్కర్‌కు మనోధైర్యం ఇమ్మని కేసీఆర్ ఆదేశించారు. మృతిచెందిన రేవతి ఆత్మకు శాంతి చేకూరాలని దేవుడిని ప్రార్థిస్తున్నాం. సినిమా వాళ్లను భయపెట్టి సీఎం మంచి చేసుకోకూడదు. సంధ్య థియేటర్ ఘటనను ప్రభుత్వం రాజకీయం చేస్తోంది.గురుకులాల్లో మృతి చెందిన వారి కుటుంబాలను సీఎం పరామర్శించిన సందర్భాలు లేవు.



## ప్రజల హక్కుల కోసం నిరంతర పోరాటం: సీపీఐ నేత చాడ వెంకటరెడ్డి

కబురు న్యూస్,హైదరాబాద్ డిసెంబర్ 26:

మార్క్సిజం, లెనినిజం సిద్ధాంతాల పునాదులపై సీపీఐ ఆవిర్భవించిందని సీపీఐ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి అన్నారు. పార్టీ 100వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తమ పార్టీ ప్రజల హక్కుల సాధన కోసం నిరంతర పోరాటాలు చేస్తోందని చెప్పారు. రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులు ఇంకా అమలు కావడం లేదని తెలిపారు. భూములు, కార్మికుల హక్కులు సీపీఐ పోరాటం వల్లే వచ్చాయని పేర్కొన్నారు. నరేంద్ర మోదీ ప్రధాని అయ్యాక రాజ్యాంగానికే ప్రమాదం వచ్చిపడిందని విమర్శించారు. మహిళలు, మైనార్టీలపై దాడులు పెరుగుతున్నాయి: అజీజ్ పాషా దేశవ్యాప్తంగా కమ్యూనిస్టులు పండగ చేసుకుంటున్నారని సీపీఐ జాతీయ కార్యదర్శి అజీజ్ పాషా అన్నారు. కాన్పూర్‌లో సీపీఐ ఆవిర్భవించి నేటికీ వందేళ్లు అవుతోందని చెప్పారు.

## పట్నం నరేందర్ రెడ్డి బెయిల్ రద్దు చేయాలని కోరతాం: ఐజీ సత్యనారాయణ



## సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిపాదనకు సీడబ్ల్యూసీ ఆమోదం

కబురు న్యూస్,హైదరాబాద్ డిసెంబర్ 26:

కర్ణాటకలోని బెలగావిలో జరిగిన సీడబ్ల్యూసీ సమావేశానికి తెలంగాణ నుంచి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ హాజరయ్యారు. జనగణనలో కులగణన చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి చేసిన ప్రతిపాదనకు సీడబ్ల్యూసీ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది.ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడారు. "దేశంలో త్వరలో పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజన జరిగే అవకాశాలు ఉన్నాయి. జనాభా ప్రాతిపదికన జరిగితే దక్షిణాది రాష్ట్రాలలో సీట్ల పెంపు తక్కువగా ఉండి నష్టపోయే పరిస్థితి ఉంటుంది. దీనిపై ఏఐసీసీ వ్యూహాత్మకంగా ఆలోచించాలి. నియోజకవర్గాల సంఖ్య పెంపు విషయంలో దక్షిణాది రాష్ట్రాలకు నష్టం జరగకుండా అత్యంత జాగ్రత్తగా ముందడుగు వేయాలి. చట్ట సభల్లో మహిళా బిల్లును కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలోనే ప్రవేశ పెట్టి ఒక కొలిక్కి తెచ్చాం. ఈ నేపథ్యంలో ఆ బిల్లుపై మనం ఎక్కువగా ప్రచారం చేయాలి.భాజపా.. మహిళా బిల్లుతో వారికి అనుకూలంగా రిజర్వేషన్లు చేసుకునే అవకాశాలు ఉంటాయి. ఆ విషయంలో కాంగ్రెస్ అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలి. తెలంగాణలో కులగణన దేశంలోనే మార్గదర్శిగా నిలిచింది. కేంద్ర ప్రభుత్వం వచ్చే ఏడాది చేయబోతున్న జనగణనలో దేశ వ్యాప్తంగా కులగణన కూడా చేపట్టాలని కాంగ్రెస్ డిమాండ్ చేసి పోరాటం చేయాలి. ఈ విషయంలో సీడబ్ల్యూసీ ఒక తీర్మానం చేసి కేంద్రానికి పంపాలి" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు.

## గ్రూప్-1 పరీక్షపై అభ్యర్థుల పిటిషన్లు కొట్టివేసిన హైకోర్టు

కబురు న్యూస్,హైదరాబాద్ డిసెంబర్ 26:



- గ్రూప్-1 పరీక్షపై పలువురు అభ్యర్థులు దాఖలు చేసిన పిటిషన్లను తెలంగాణ హైకోర్టు కొట్టివేసింది.
- రిజర్వేషన్లతో పాటు పలు అంశాలపై అభ్యర్థులు ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు.
- రిజర్వేషన్లు తేలేంతవరకు గ్రూప్-1 ఫలితాలు ప్రకటించవద్దని అభ్యర్థులు విజ్ఞప్తి చేశారు.
- ఫలితాలు నిలిపివేసేలా ఆదేశాలు ఇవ్వాలని కోర్టును కోరారు. వాదనలు విన్న ధర్మాసనం.. పిటిషన్లను కొట్టివేసింది.

## ట్రాఫిక్ పెండింగ్ చలానాలపై రాయితీ.. స్పష్టత ఇచ్చిన అధికారులు



కబురు న్యూస్,హైదరాబాద్ డిసెంబర్ 26:

-ట్రాఫిక్ పెండింగ్ చలానాలపై ప్రభుత్వం మరోసారి రాయితీ ఇచ్చిందని గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది.

-ఈ నేపథ్యంలో ఉన్నతాధికారులు స్పందించారు. చలానాలపై రాయితీ వార్తలను ట్రాఫిక్ పోలీసులు ఖండించారు.

-పెండింగ్ ట్రాఫిక్ చలానాలపై ఎలాంటి రాయితీ లేదని వెల్లడించారు.

-తప్పుడు ప్రచారం నమ్మొద్దని ట్రాఫిక్ అదనపు సీపీ విశ్వప్రసాద్ విజ్ఞప్తి చేశారు.

- అటువంటి విధానం అమల్లోకి వస్తే ముందుగానే ప్రకటిస్తామన్నారు.

-తప్పుడు ప్రచారాలు చేసిన వారిపై కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

-echallan.tspolice.gov.in వెబ్‌సైట్‌లోని సమాచారాన్ని మాత్రమే నమ్మాలని వాహనదారులకు సూచించారు.

- ఎవరికైనా అనుమానాలుంటే హెల్ప్‌లైన్ నెంబర్లు 040 27852772, 27852721 కు ఫోన్ చేసి సమాచారం తెలుసుకోవచ్చని విశ్వప్రసాద్ తెలిపారు.

# ఇండస్ట్రీ సమస్యల పరిష్కారానికి సహకరిస్తాం:

■ సినీ పరిశ్రమ సమస్యల పరిష్కారానికి తమ ప్రభుత్వం అండగా ఉంటుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భరోసానిచ్చారు.

▪ బౌన్సర్లపై సీరియస్‌గా ఉంటాం: సీఎం

'పుష్ప'కు పోలీసు గ్రౌండ్ ఇచ్చాం..

బంజారాహిల్స్‌లోని పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్‌రాజు ఆధ్వర్యంలో సుమారు 50 మంది సీఎంతో సమావేశమయ్యారు.

"ప్రభుత్వం ఇండస్ట్రీతోనే ఉంది. శాంతి భద్రతల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదు. అభిమానుల్ని కంట్రోల్ చేసుకోవాల్సిన బాధ్యత సెలబ్రిటీలదే. తెలంగాణ అభివృద్ధిలో పరిశ్రమ సామాజిక బాధ్యతతో వ్యవహరించాలి.

ప్రభుత్వం సహకరిస్తేనే..: నాగార్జున

సినీ పరిశ్రమ సమస్యల పరిష్కారం కోసం మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేశాం. పరిశ్రమ కూడా కమిటీని ఏర్పాటు చేసుకోవాలి.

కబురు న్యూస్,హైదరాబాద్ డిసెంబర్ 26:



ఈ భేటీకి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, డీజీపీ జితేందర్ తదితరులు హాజరయ్యారు. సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట, అల్లు అర్జున్ అరెస్ట్ అనంతర పరిణామాల నేపథ్యంలో దీనికి ప్రాధాన్యం ఏర్పడింది. సమావేశం ప్రారంభంలో సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనకు సంబంధించిన వీడియోను సినీ ప్రముఖుల ఎదుట సీఎం ప్రదర్శించారు. అనంతరం పలువురు సినీ పెద్దలు తమ అభిప్రాయాలను ముఖ్యమంత్రితో పంచుకున్నారు. ప్రభుత్వం వైఖరిని సీఎం వారికి వివరించారు. మాదకద్రవ్యాల నియంత్రణపై అవగాహన, మహిళా భద్రతపై ప్రచారంలో సినీ ప్రముఖులు చొరవ చూపాలి. ఆలయ పర్యటకం, ఎకోటూరిజంను ప్రచారం చేయాలి. ఇన్వెస్ట్‌మెంట్ల విషయంలోనూ ఇండస్ట్రీ సహకరించాలి. ఇకపై బౌన్సర్ల విషయంలో సీరియస్‌గా ఉంటాం" అని ముఖ్యమంత్రి రేవంత్ తేల్చి చెప్పారు."సినీ పరిశ్రమ సమస్యలను ప్రముఖులు మా దృష్టికి తెచ్చారు. అనుమానాలు, అపోహలు, ఆలోచనలు పంచుకున్నారు. మా ప్రభుత్వం ఇండస్ట్రీకి ఎల్లప్పుడూ అండగా ఉంటుంది. సినీ పరిశ్రమను ప్రోత్సహించడమే మా ముఖ్య ఉద్దేశం. 8 సినిమాలకు మా ప్రభుత్వం స్పెషల్ జీవోలు ఇచ్చింది. పుష్ప సినిమాకు పోలీసు గ్రౌండ్ ఇచ్చాం. తెలుగు ఇండస్ట్రీకి ఒక బ్రాండ్ సృష్టించాలనే ఈ నిర్ణయం తీసుకున్నాం. ఐటీ, ఫార్మాతో పాటు మాకు ఈ రంగం కూడా ముఖ్యమే. తెలంగాణలో అవార్డులు ఇవ్వడం లేదని తెలిసి గద్దర్ అవార్డును తీసుకొచ్చాం. ప్రభుత్వానికి, పరిశ్రమకు మధ్యవర్తిగా ఉండాలని దిల్ రాజును ఎఫ్‌డీసీ ఛైర్మన్‌గా నియమించాం.

తెలుగు దినపత్రిక RNI APTEL/1999/00110
# కబురు
KABURU TELUGU DAILY

## సంపాదకీయం

# అందరూ అంబేడ్కర్ ఆరాధకులే!

డిసెంబరు 17న రాజ్యసభలో హెూం మంత్రి అమిత్ షా, కాంగ్రెసుని ఎద్దేవా చేస్తూ, "అంబేడ్కర్! అంబేడ్కర్! అంబేడ్కర్! అంబేడ్కర్! అంబేడ్కర్! అంబేడ్కర్!' అనడం ఇప్పుడు కొందరికి ఒక ఫ్యాషన్ అయింది. అదే, దేవుడి పేరుని...

డిసెంబరు 17న రాజ్యసభలో హెూం మంత్రి అమిత్ షా, కాంగ్రెసుని ఎద్దేవా చేస్తూ, "అంబేడ్కర్! అంబేడ్కర్! అంబేడ్కర్! అంబేడ్కర్! అంబేడ్కర్! అంబేడ్కర్!' అనడం ఇప్పుడు కొందరికి ఒక ఫ్యాషన్ అయింది. అదే, దేవుడి పేరుని అన్నిసార్లు పలికితే, ఏడు జన్మలవరకూ ('సాత్ జనమ్ తక్') వాళ్ళకు స్వర్గం దొరుకుతుంది" అన్నాడు! దానికి నిరసనగా ప్రతిపక్షాలు, ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ ఎంపీలు, "అమిత్ షా, అంబేడ్కర్ని ('అంబేడ్కర్ ఏమన్నా దేవుడా, అన్నిసార్లు అనడానికి?' అనే అర్థంతో) అవమానించాడు కాబట్టి, ఆయన క్షమాపణ చెప్పాలి! అమిత్ షా, మంత్రి పదవికి రాజీనామా చెయ్యాలి! ప్రధానమంత్రి ఆయన్ని మంత్రిగా తీసివెయ్యాలి!" అని ప్రదర్శనలు చేశారు. కాంగ్రెసు వారి నిరసనలకి వ్యతిరేకంగా, బీజేపీ ఎంపీలు కూడా పోటీ ప్రదర్శనలు చేశారు. ఈ రెండు పార్టీలూ, వాటి మిత్రపక్షాలూ చేసిన, చేస్తున్న వాదనలు ఇలా ఉన్నాయి:"అంబేడ్కరు రాజ్యాంగశిల్పి! ఆయన్ని మీరు (బీజేపీ) అవమానించారు. అసలు మీకు రాజ్యాంగం మీద నమ్మకమే లేదు. మీ నమ్మకమంతా మనుస్మృతి మీదే! ఆ మనుస్మృతి పుస్తకాన్ని అంబేడ్కరు, 1927 డిసెంబరు 20న తగలపెట్టేశాడు. 1949 డిసెంబరులో, మీ ఆరెస్సెస్ వాళ్ళూ, హిందూమహాసభ వాళ్ళూ, అంబేడ్కరు దిష్టిబొమ్మని తగలబెట్టారు. అంబేడ్కరు రాసిన రాజ్యాంగం అంతా విదేశీయమైనదని దాన్ని ఖండించారు. మీ పదేళ్ళ పాలనలో, ఎస్సీల మీదా, ఎస్టీల మీదా 30 వేల, 4 వందల దాడులు జరిగాయి. అంబేడ్కర్ పెట్టిన రిజర్వేషన్లని క్రమంగా రద్దు చెయ్యాలని కుట్ర పన్నుతున్నారు." ఈ రకంగా సాగింది కాంగ్రెస్ వాదన! "అంబేడ్కర్ని కాంగ్రెస్ గతంలో రెండుసార్లు ఎన్నికల్లో ఓడించింది. 'భారత రత్న' లాంటి అత్యున్నత బిరుదుల్ని మీ కుటుంబ సభ్యులకే మీరే ఇచ్చుకున్నారు గానీ, మహా మేధావి అయిన అంబేడ్కరుకి ఇవ్వలేదు. 1990లో, వీపీ సింగ్ ప్రభుత్వం మా పార్టీ మద్దతుతో నడుస్తూ, ఆ గొప్ప బిరుదుని అంబేడ్కరుకి ఇచ్చింది. అప్పట్లో, కర్ణాటకలో ఐదేళ్ళపాటు జరిగిన మీ పాలనలో ఎస్సీ, ఎస్టీల మీద దాదాపు తొమ్మిదివేల దాడులు జరిగాయి. 1940లో అంబేడ్కరు, పాకిస్తాన్ గురించి రాస్తూ, 'ఇస్లాం మతం%-% మనుషుల్ని ముస్లింలుగానూ, ముస్లింలు కాని వారుగానూ విభజిస్తుంది' అని విమర్శించాడు. మీరేమో, ఓట్లకోసం మమ్మల్ని మతతత్వవాదులుగా విమర్శిస్తూ, హిందువులకు వ్యతిరేకంగా ముస్లింలను బుజ్జగిస్తున్నారు. 1939లో అంబేడ్కరు, ఆరెస్సెస్ ఆఫీసుని సందర్శించి, వారి శాఖల్లో, కుల వివక్షలేదని గమనించి ప్రశంసించాడు." ఇది బీజేపీ వాదం!

ఈ రకంగా, రెండు ప్రధాన పార్టీల కూటములూ పరస్పరం%-% అంబేడ్కరుని మీరు అవమానించారంటే.. కాదు మీరు అవమానించారని, ఒకరినొకరు పరుషపదాలతో వాదులాడుకున్నారు. ఇంగ్లీషూ, హిందీ టీవీల డిబేట్లలో, రెండు కూటముల మేధావి సమర్థకులు కూడా గొంతులు చించుకుని, 'అంబేడ్కర్ ఆశయాలను ఆచరించేది మేమంటే, మేము' అని పోటీలు పడి చెప్పుకున్నారు. కానీ, కొన్ని వాదనలకు ఇరు పక్షాలూ జవాబులు చెప్పలేకపోతున్నాయి. అయినా, కొన్నిటికి చరిత్రనించీ ఆధారాలను చూపుతున్నారు. ఉదాహరణకి, 1949 సెప్టెంబరు 7న, తనని కలిసిన ఆనాటి ఆరెస్సెస్ అగ్రనాయకుడైన గురు గోల్వాల్కర్తో అంబేడ్కరు ఏమన్నాడో కాంగ్రెస్ సమర్థకులు ఆ మాటల్ని కోట్ చేశారు. "ఆరెస్సెస్ ఒక విషవృక్షం లాంటిది. అది పీష్వాల పాలనని కలగంటున్నది! నేను దానితో ఉండడం సాధ్యం కాదు" అని అంబేడ్కరు అన్నాడని పాత పుస్తకాల నుంచీ, బీజేపీ వ్యతిరేకులు రుజువు చూపుతున్నారు!

కొందరు కొన్నిటికి ఏ ఆధారాలూ చూపకుండా మాట్లాడుతున్నారు. ఆరెస్సెస్లో, కుల వివక్ష లేదని అంబేడ్కర్ మెచ్చుకున్నాడనే దానికి, బీజేపీ సమర్థకులు తారీకులూ దస్తావేజులూ చూపలేదు! రెండు పార్టీలూ చేసిన వాదనలలోనూ, కొన్నిటిని చెప్పి, కొన్నిటిని మరుగుపరిచీ చేసిన వాదనలు కూడా ఉన్నాయి. ఉదాహరణకి, 'పాకిస్తాన్ లేదా దేశ విభజన' అనే పుస్తకంలో (సంపుటి%-%8, పేజీ%-%358), అంబేడ్కరు ఇస్లాం గురించి చేసిన విమర్శ గురించి మాత్రమే మాట్లాడి, అదే పుస్తకంలో అంబేడ్కరు హిందూమతం గురించి విమర్శ చేసినా, దాని గురించి బీజేపీ వారు మాట్లాడడం లేదట! ఇది, కాంగ్రెస్ వారి విమర్శ.

"హిందువులు ఏమన్నా చెప్పనీ, హిందూ మతం అనేది స్వేచ్ఛా, సమానత్వమూ, సోదరభావమూ అనే వాటికి వ్యతిరేకమైనదే. ఆ రకంగా, అది ప్రజాస్వామ్యంతో పొసగదు (ఇన్ కంపాటిబుల్)" %-% ఈ మాటలు అంబేడ్కరు అన్నాడని బీజేపీ వ్యతిరేకులు చూపే రుజువులు. ఈ కూటములు రెండింటిలోనూ, అంబేడ్కర్ పట్ల చూపే ఆరాధనాభావం గురించి రకరకాల వ్యాఖ్యానాలు వినవస్తున్నాయి. ఆ రెండు పార్టీల ఆరాధనా ప్రకటనలూ నిజం కావనీ, ఏ రాజకీయ పక్షమూ, ఆయన ఆశయాల ప్రకారం నడవడం లేదని, కొందరు మేధావుల అభిప్రాయం. రెండు పార్టీలూ కూడా, రాజకీయ అవకాశవాదాలతో ఉన్నాయని కూడా ఆ మేధావుల అభిప్రాయం. దళిత ఓటర్లకి ఆరాధ్యదైవమైనవాడిగా ఉన్న అంబేడ్కర్ని స్వంతం చేసుకుంటే, దాని వల్ల దళిత ఓట్లన్నీ ఎక్కువ శాతం తమకు పడతాయనేది పార్టీలకు తక్షణ ఎత్తుగడ అని మరో అభిప్రాయం. ఇక్కడ ఎవరికైనా ఒక ప్రశ్న వస్తుంది. రావాలి. అధికారం కోసం తీవ్ర ఘర్షణపడే రెండు పార్టీలు, ఒకే వ్యక్తిని 'నా వాడు' అంటే, 'నా వాడు' అని పోటీలు పడి చెప్పుకుంటున్నారంటే, దానికి అర్థం ఏమిటై ఉంటుంది? ఆ వ్యక్తికి ఉన్న భావజాలంలో ఏదో ఒక అంశమో, కొన్ని అంశాలో, ఇరుపక్షాలకూ అవసరమైనవై, అంగీకారమై ఉండివుంటాయి. ఉదాహరణకి%-% ఈ విషయంలో కాంగ్రెస్ సంగతి చూద్దాం. 1945 జూన్లో అంబేడ్కరు ఒక పెద్ద పుస్తకం రాశారు. ఏమనీ? "కాంగ్రెస్సూ, గాంధీ, అస్పృశ్యులకు ఏమి చేశారు?" అని అద్భుతంగా విమర్శిస్తూ రాశారు అంబేడ్కరు. అది రాసిన రెండేళ్లకే ఆంబేడ్కరుని గాంధీ సలహా మీద నెహ్రూ ఆహ్వానించగా, అప్పటిదాకా తను కాంగ్రెస్ మీద చేసిన విమర్శని పక్కన పెట్టి అంబేడ్కర్, కాంగ్రెస్ ప్రభుత్వంలో న్యాయశాఖ మంత్రిగా చేరారు. చేరిన కొన్ని వారాలకే, కొత్త రాజ్యాంగం రాయడానికి ఏర్పాటుచేసిన కమిటీకి ఛైర్మన్గా కూడా అయ్యారు. ఛైర్మన్ హెూదాలో 25%-11-%1949న కాంగ్రెస్ పార్టీని అంబేడ్కర్ ఇలా పొగిడారు... "ఈ రాజ్యాంగం పని ఎటువంటి గందరగోళానికీ ఆస్కారం లేకుండా ఒక పద్ధతిలో, ఒక క్రమశిక్షణతో నడవడానికి, రాజ్యాంగ సభలో కాంగ్రెస్ పార్టీ ఉండడమే కారణం. కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ వల్లనే, రాజ్యాంగంలో ప్రతీ అధికరణమూ ఎలా ఉంటుందో, ప్రతీ సవరణా ఎలా జరుగుతుందో ఖచ్చితంగా తెలిసేలాగ, డ్రాఫ్టింగ్ కమిటీ ఈ రాజ్యాంగాన్ని రాజ్యాంగ సభలో ప్రవేశపెట్టగలిగింది. కాబట్టి, రాజ్యాంగం డ్రాఫ్టు, ఎటువంటి ఆటంకాలూ లేకుండా రావడానికి ఖ్యాతి అంతా కాంగ్రెస్ పార్టీకే చెందుతుంది."

# మరింత నిబద్ధత, కృతనిశ్చయంతో ప్రజలకు సేవ చేస్తా..

**- కరీంనగర్ అభివృద్ధికి శాయశక్తుల కృషి చేస్తా..**
**- ఆ సంకల్ప శక్తిని ప్రసాదించాలని భగవంతుని ప్రార్థిస్తున్నా..**
**-జన్మదినం సందర్భంగా ఇదే నా ప్రతిన..**
**- తనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు..**
**- కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు**



మరింత నిబద్ధత కృత నిశ్చయంతో ప్రజలకు నిరంతరం సేవ చేస్తానని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గం ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. తన నిరంతరం ప్రజల కోసమే పనిచేస్తానని, తన జన్మదినం సందర్భంగా ప్రతిజ్ఞ చేస్తున్నానని తెలిపారు.గురువారం వెలిచాల రాజేందర్రావు మీడియాతో మాట్లాడుతూ కరీంనగర్ అభివృద్ధి కోసం శాయశక్తుల పాటుపడతానని, ఇదే తన ప్రధాన ధ్యేయమని స్పష్టం చేశారు. తన పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన వారందరికీ పేరుపేరునా హృదయపూర్వక కృతజ్ఞతలు చెప్పారు. ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు అభిమానులు సన్నిహితులు జర్నలిస్టు మిత్రులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. మీ యొక్క శుభాకాంక్షలు, ప్రేమ అభిమానాలు ఎల్లప్పుడూ ఇలాగే ఉండాలని కోరుకుంటున్నానని పేర్కొన్నారు. ప్రజలు చూపిస్తున్న అభిమానము అండదండలతో మరింత రెట్టింపు ఉత్సాహంతో ప్రజాసేవకు పునరాంకితమవు తానని స్పష్టం చేశారు. ప్రజలకు సేవ చేయాలనే సంకల్ప శక్తిని మరింత రెట్టింపుగా ఇవ్వాలని, ఆ భగవంతుని కోరుకుంటున్నాను అని తెలిపారు. నిరంతరం ప్రజల సేవలను తరిస్తానని, తన తండ్రి జగపతిరావు లక్ష్యసాధనకు అహర్నిశలు పాటుపడతానని రాజేందర్రావు పేర్కొన్నారు. తన తండ్రి అడుగుజాడల్లో నిరంతరం ముందుకు సాగుతున్నానని తెలిపారు. తన జన్మదినం సందర్భంగా వేడుకలు నిర్వహించిన ప్రజాప్రతినిధులు, కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు, సన్నిహితులు అభిమానులకు రుణపడి ఉంటానని పేర్కొన్నారు. కరీంనగర్ ను ముందు పెన్నడలేని విధంగా అభివృద్ధి చేయడంలో తాను ప్రత్యేక దృష్టిసారిస్తానని రాజేందర్ రావు హామీ ఇచ్చారు.

# మంచిర్యాల జిల్లా ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు

**- శైలజ కుటుంబానికి ఆర్థిక సాయం లక్ష రూపాయలు**



వాంకిడి మండలం డాబా గ్రామ చెందిన శైలజ కుటుంబ నీకి మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఆర్థిక సాయంగా లక్ష రూపాయలు చెక్ ని కొమరం భీం జిల్లా అధ్యక్షులు కొక్కిరాల విశ్వ ప్రసాద్ అందజేశారు మా ప్రభుత్వం హామీ ఇచ్చిన మాట ప్రకారం ఎప్పుడు వెనుకాడదని మా ప్రభుత్వం ఇచ్చిన హామీల నెరవేరుస్తుందని చెప్పటం జరిగింది వారితోపాటు అదిలాబాద్ పార్లమెంట్ సుగుణక్క జిల్లా యూత్ అధ్యక్షులు గుండా శ్యామ్ బీసీ సంఘ అధ్యక్షులు రమేష్ రైతు అధ్యక్షులు మారుతి పటేల్ వాంకిడి మండల అధ్యక్షులు గురునులే నారాయణ యూత్ అధ్యక్షులు దుర్గం ప్రశాంత్ కాంగ్రెస్ యువ నాయకుడు దీపక్ ముండే గ్రామ మాజీ సర్పంచ్ గ్రామ పటేల్ అందరూ పాల్గొన్నారు

# APO కినాక భీం రావ్ గారికి నివాళి అర్పించిన ఆసిఫాబాద్ శాసన సభ్యురాలు శ్రీమతి కోవ లక్ష్మి



కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలంలోని బాంబర గ్రామానికి చెందిన భద్రాచలం ఏటూరు నాగారం ఐటిడిఎ ప్రాజెక్టు కార్యాలయంలో APO గా విధులు నిర్వర్తిస్తున్న కినక భీం రావ్ వారి స్వగ్రామం బంబర లో అనారోగ్యంతో మరణించడంతో వారి మృతు దేహానికి పుల మల వేసి నివాళులు అర్పించిన ఆసిఫాబాద్ శాసన సభ్యురాలు శ్రీమతి కోవ లక్ష్మి , వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి అనంతరం వారి అంతిమ యాత్రలో పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు , బి ఆర్ ఎస్ నాయకురాలు మరుసుకోల సరస్వతి , నాయకులు అధికారులు , కుటుంబ సభ్యులు, గ్రామస్తులు , తదితరులు పాల్గొన్నారు.

# బిక్కనూర్ ఎస్సై సాయికుమార్ కానిస్టేబుల్ మహిళా మరియు కంప్యూటర్ ఆపరేటర్ నిఖిల్ మృతి

నిన్నటి వరకు మనందరి మధ్యలో ఉండి, విధులు నిర్వహిస్తూ రక్షకుడిగా ఉండి మనతో పాటు కలిసి ఉన్న వ్యక్తి నేడు జీవచ్ఛవంలా మారాడు. డబ్బు, హెూదా, అధికారం ఏది కూడా ఎస్ ఐ సాయికుమార్ మరణాన్ని ఆపలేకపోయాయి, సమాజం లో ఏ క్రైమ్ జరిగినా, ఎవరు ఆత్మ హత్య చేసుకున్న మొదట తెలిసి,స్పందించేది ఆ ఖాకీ డ్రెస్ వేసుకున్న పోలీసే అదే పోలీసు నేడు బలవన్మరణానికి పాల్పడటం నిజంగా దురదృష్టకరం ఈ ప్రపంచం లో ఏది శాశ్వతం కాదు డబ్బుతో ప్రాణాన్ని కొనలేము, వీలు అయినంత వరకు ఒకరికి సహాయ పడటానికి ప్రయత్నించండి, నిన్న మరణించిన ఎస్. ఐ సాయికుమార్ తో పాటు మిగతా ఇద్దరు ఏ కారణం తో మరణించిన వారికుటుంబం పట్ల సానుభూతి తో స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. వారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ శ్రద్ధాంజలి




# వివాహ వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర రైతు కమిషన్ సభ్యుడు

పిట్లం మండలం మాజీ జడ్పిటిసి మురళీధర్ గౌడ్ కుమారుడి వివాహ వేడుకల్లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించిన రాష్ట్ర రైతు కమిషన్ సభ్యుడు గడుగు



గంగాధర్ నియోజకవర్గ ప్రజలు అంటే నా కుటుంబ సభ్యులతో సమానమని తెలియజేశారు. ఆయనతోపాటు నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఇద్దరు హెడ్ కానిస్టేబుల్ కు పదోన్నత....



మెదక్ జిల్లా తూప్రాన్ పోలీస్ స్టేషన్ లోని హెడ్ కానిస్టేబుల్ గా పని చేసిన ఎండి ఉమర్ షేక్ జానీ భాషలకు ఏఎస్ఐలుగా పదోన్నత వారికి మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ స్టార్లు ఇచ్చి అభినందించారు తూప్రాన్ సిఐ రంగాకృష్ణ ఎస్సై శివానందన్ శుభాకాంక్షలు తెలిపారు వారు మాట్లాడుతూ అంకితభావంతో పనిచేస్తే ఏదైనా సాధ్యం అనేది ఇదే స్ఫూర్తితో ముందుకు సాగుతామని చెప్పుకొచ్చారు

# ఘనంగా క్రిస్మస్ వేడుకలు





మండల కేంద్రంలోని కల్వరి బి బ్లీకల్ బాప్తిస్ చర్చిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు పాస్టర్ మధుసూదన్ రావు మాట్లాడుతూ ఏసుప్రభు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు పాస్టర్ మధుసూదన్ రావు మాట్లాడుతూ ఏసుప్రభు లోక రక్షకుడు అని ఆయన పాప నిమిత్తం మరణించి తిరిగి లేచిన దేవుడని ఆయన రక్తం చిందించినదే లోకానికి పాప క్షమాపణ లేదని పాస్టర్ మధుసూదన్ రావు తెలియజేశారు ఈ కార్యక్రమంలో జాన్ వెస్లీ యేసేపు సంసోన్ సంఘ పెద్దలు పండుగలో పాల్గొన్నారు

తెలుగు దినపత్రిక కబురు KABURU TELUGU DAILY



# ఎబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా సంజయ్ పటేల్...



**కబురు న్యూస్,బోధన్ డిసెంబర్ 26..**
అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా సంజయ్ పటేల్ నియమితులయ్యారు. సిద్దిపేటలో డిసెంబర్ 13,14,15 తేదీలలో మూడు రోజుల పాటు జరిగిన ఏబీవీపీ మహాసభలలో నూతన రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శుల ఎన్నికలతో పాటు రాష్ట్ర కమిటీని ఎన్నుకున్నారు. నూతన కమిటీలో బోధన్ పట్టణంలోని ఓ కళాశాలలో డిగ్రీ తృతీయ సంవత్సరం చదువుతున్న సంజయ్ పటేల్ కు తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నియమించారు. ఈ సందర్భంగా ఎబివిపి సీనియర్ నాయకులు, ఇందూర్ జిల్లా ప్రముఖ్ తలాండె ఈశ్వర్, ఇండ్ల సూర్య కుమార్, లక్ష్మణ్ చౌహాన్, నగర కార్యదర్శి కునాల్, బోధన్ ఎబివిపి శాఖ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఈశ్వర్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేట్ విద్యా సంస్థలలో ఎబివిపి కార్యకలాపాలను విస్తరింప చేయాలని సూచించారు.

# బోధన్ లో సిపిఐ జెండా ఆవిష్కరణ...



**కబురు న్యూస్,బోధన్ డిసెంబర్ 26..**
పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో సిపిఐ జిల్లా నాయకురాలు మంద స్వరూపరాణి చేతుల మీదుగా సీపీఐ జండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) 1925 డిసెంబర్ 26న కాన్పూర్లో ఆవిర్భవించిందని, దేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని సీపీఐ ఆధ్వర్యంలో పోరాడి ఎందరో త్యాగాలు చేశారని గుర్తు చేశారు.నైజాంకు వ్యతిరేకంగా సిపిఐ ఆధ్వర్యంలో జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం సువర్ణాక్షరాలతో చరిత్రలో లిఖించదగ్గదని అన్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం జరిగిన మలిదశ ఉద్యమంలో ఆట పాట మాటతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమించిన పార్టీ సిపిఐ అని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని లేనిచో ఉద్యమాలు తప్పవని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు జయమ్మ, సలీం, కృష్ణ, వెంకటేష్, శంకర్, దత్తు తదితరులు పాల్గొన్నారు.

# లబ్దిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందించిన అర్బన్ ఎమ్మెల్యే దన్పాల్



**కబురు న్యూస్,నిజామాబాద్ టౌన్,డిసెంబర్ 26 :**

అర్హులైన లబ్ధిదారులకు ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ గుప్తా చెక్కులను పంపిణీ చేశారు. గురువారం నగరంలోని సుభాష్ నగర్ లోని అర్బన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల ను పంపిణీ చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ భాదితుల నుండి వస్తున్నా దరఖాస్తులు పరిశీలించి ఎటువంటి జాప్యం లేకుండా సీఎం సహాయ నిధికి వెంటనే పంపడం జరుగుతున్నా రాష్ట్ర ప్రభుత్వం చెక్కుల జారీ విషయంలో కొంత జాప్యం కారణంగా బాధితులు దరఖాస్తు చేసుకున్న మొత్తంలో 15 శాతం నుండి 20 శాతం వరకే చెల్లిస్తున్న కారణంగా పేద మధ్యతరగతి బాధిత కుటుంబాలకు చికిత్స ఖర్చు ఆర్థిక భారంగా మారుతుందన్నారు. శీతాకాల అసెంబ్లీ సమావేశాల్లో ముఖ్యమంత్రిని కలిసిన సమయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల జాప్యం, దరఖాస్తు చేసుకున్న మొత్తంలో 50 శాతం చెల్లించే బాధ్యత తీసుకోవాల్సిందిగా కోరినట్లు తెలిపారు. ప్రజలకు నాణ్యమైన విద్య,వైద్యం అందించడమే మొదటి లక్ష్యం అని రాబోయే రోజుల్లో నిజామాబాద్ ప్రభుత్వ హాస్పిటల్ ను అదునాతన సౌకర్యాలతో నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్యం అందించేల కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి కార్పొరేటర్లు,మండల అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన పెట్రోల్,డిజీల్ అందివ్వడమే మా లక్ష్యం

**కబురు న్యూస్,నిజామాబాద్ టౌన్,డిసెంబర్ 26 :**



వాహనాదారులకు ఎలాంటి కల్తీ లేని పెట్రోల్, డిజీల్ అందించడమే ఇండియన్ ఆయిల్ ప్రధాన ఉద్దేశ్యం అని సంస్థ నిజామాబాద్ డీలర్లు పేర్కొన్నారు.గురువారం నగరంలోని పూలాంగ్ సమీపంలో శ్రీడా ఫీలింగ్ స్టేషన్ ను డివిజనల్ రిటైల్ సేల్స్ హెడ్ రోషన్ షావాయ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయిల్ రంగం లో ఇతర కంపెనీలతో పోటీ పడుతూ కొన్నేళ్లుగా వినియోగదారుల వద్ద నుండి నమ్మకమైన ఆయిల్ సంస్థగా ఇండియన్ ఆయిల్ ప్రజాధరణ పొందుతూ వస్తుందన్నారు.నాణ్యమైన పెట్రో,డిజీల్ అందిస్తూ ఇతర కంపెనీలతో పోల్చితే వాహనాలకు మైలేజ్ అధికంగా వస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో నిజామాబాదు ఏరియా సీనియర్ మేనేజర్ మోహన్ కిషోర్,ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ మేనేజర్ రాహుల్,రిటైల్ సేల్స్ మేనేజర్ క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అయ్యప్ప పడిపూజ మహోత్సవం...







**కబురు న్యూస్,బోధన్ డిసెంబర్ 26..**
బోధన్ పట్టణంలోని రాకాసిపేట్ లో గల శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో అయ్యప్ప సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో మండల పూజ మహోత్సవ కార్యక్రమం అత్యంత భక్తి శ్రద్ధలతో, ఘనంగా నిర్వహించారు. వేద పండితులు, అయ్యప్ప ఆలయ ప్రధాన అర్చకులు డా. సంతోష్ శర్మ, శివాలయం ప్రధాన అర్చకులు గణేష్ మహారాజ్ ల మంత్రోచ్చారణల నడుమ గురువారం ఆలయంలో ఉదయం నుండి మధ్యాహ్నం వరకు స్వామి వారికి విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సుప్రభాత సేవ, అభిషేకం, సహస్రనామార్చన, గణపతి హెూమం, విశిష్ట పూజా కార్యక్రమాలు చేపట్టారు. జగ్గీవన్ గురుస్వామిచే సి.నారాయణ, వి.రాజేష్, టి.సాయిలు గురుస్వాముల 18 సంవత్సరం శబరిమల యాత్రను పురస్కరించుకొని వారికి రుషితుల్య పూజ, దండ ప్రధానోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన అయ్యప్ప స్వాములకు,భక్తులకు 27 మంది దాతలు భిక్ష కార్యక్రమం ఏర్పాటు చేశారు. అనంతరం సాయంత్రం అయ్యప్ప స్వామి పడిపూజను కన్నుల పండుగగా నిర్వహించి అయ్యప్ప స్వాములకు శాస్త్ర పీతి ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప సేవా ట్రస్ట్ అధ్యక్షులు శివన్నారాయణ, కార్యదర్శి చక్రవర్తి, కోశాధికారి శ్రీనివాస్ గౌడ్, గురు స్వాములు, అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

# ఆలయ భూమి కబ్జా చేసిన లీడర్లు

- ధరణి సమయంలోనే రిజిస్ట్రేషన్
- భూమిని ఆలయ కమిటీకి అప్పగించాలంటున్న గ్రామస్తులు...

**కబురు న్యూస్,నిజామాబాద్ రూరల్, డిసెంబర్ 26 :**



నిజామాబాద్ రూరల్ మండలం కొండూర్ – కాలూర్ గ్రామాల మధ్య ఉన్న నల్లపోచమ్మ ఆలయ భూమిని నిబంధనలకు విరుద్ధంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారని సంబంధిత భూమిని వెంటనే ఆలయ కమిటీకి అప్పగించాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ సర్పంచ్ అగ్గు భోజన్న మాట్లాడుతూ,గత కొన్ని సంవత్సరాలుగా 199 సర్వే నంబర్ లో గ్రామానికి చెందిన గోర్ శంకర్ అనే వ్యక్తి 12 ఎకరాల 11 గుంటల భూమి ఉందని అందులో పట్టాదారులు 38 గుంటల భూమిని ఆలయానికి దానం చేశారని గుర్తు చేశారు.మొన్నటి వరకు అనగా ధరణి పోర్టల్ వచ్చే వరకు సంబంధిత భూమి ఆలయ భూమిగానే ఉందని తెలిపారు.అయితే గ్రామానికి చెందిన మాజీ డీఐజీ ఎడ్ల గంగాధర్ తమ్ముడు అయిన నీలకంఠం జీపీఏ చేసుకుని సంబంధిత భూమిని ఆకుల రాఘవేంధర్,గడిల రాములు పేరు మీద చెరో 19 గుంటల భూమిని రిజిస్ట్రేషన్ చేశారన్నారు.కేవైసీ రాకపోయినప్పటికీ రిజిస్ట్రేషన్ చేశారని ఈ విషయంపై అప్పటి డీటీ రంజిత్ ను నిలదీసిన రిజిస్ట్రేషన్ చేయడం దారుణమన్నారు.ఈ విషయంలో స్థానిక శాసనసభ్యుడికి ఎలాంటి సంబంధం లేదని తెలిపారు.గ్రామస్తులు దసరా నవరాత్రి ఉత్సవాలు నిర్వహించుకునేందుకు గాను సంబంధిత భూమిని అప్పగించేందుకు ఎమ్మెల్యే సహాయ సహకారాలు అందిస్తారన్నారు.అయితే సంబంధిత భూమిని ఆలయ కమిటీకి అప్పగించే వరకు ఆందోళన కొనసాగిస్తామన్నారు.ఈ విలేకరుల సమావేశంలో గ్రామస్తుడు శ్రీనివాస్ రావు,మాజీ ఉప సర్పంచ్ మాధస్తూ పెద్ద రాజా రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ జిన్నా లచ్చా రెడ్డి లు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# టీయూడబ్ల్యూజే సహకారాన్ని మరచిపోం

- హైదరాబాద్ జర్నలిస్ట్ హౌజింగ్ సొసైటీ నూతన బాధ్యుల కృతజ్ఞతలు...

**కబురు న్యూస్,హైదారాబాద్,డిసెంబర్ 26 :**



వారం రోజుల క్రితం హెూరా హెూరీగా జరిగిన సొసైటీ కార్యవర్గ ఎన్నికల్లో తమ ప్యానల్ కు సంపూర్ణ మద్దతునిచ్చి,గెలుపుకు కృషి చేసిన తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (%ఖఔజీ%)కు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నట్లు హైదరాబాద్ జర్నలిస్ట్స్ మ్యూచువల్ కో–ఆపరేటివ్ హౌజింగ్ సొసైటీ నూతన బాధ్యులు పేర్కొన్నారు.గురువారం నాడు ఆ సొసైటీ నూతన అధ్యక్ష, కార్యదర్శులు గోపరాజు, రవీంద్రబాబులు బషీర్ బాగ్ లోని టీయూడబ్ల్యూజే కార్యాలయంలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీని మర్యాదపూర్వకంగా కలుసుకొని కృతజ్ఞతలు తెలిపారు. తమపై సంఘం ఉంచిన విశ్వాసాన్ని వమ్ము చేయకుండా సొసైటీ సభ్యులకు న్యాయం చేసేందుకు అవిశ్రాంతంగా శ్రమిస్తామని హామీ ఇచ్చారు. తమకు యూనియన్ సలహాలు, సహకారం అవసరమని వారు కోరగా, ట్రేడ్ యూనియన్ స్ఫూర్తితో పనిచేస్తూ ముందుకెళ్లాలని విరాహత్ అలీ వారిని సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్.యూ.జే అధ్యక్షుడు శిగా శంకర్ గౌడ్ కూడా పాల్గొన్నారు.

# అత్యంత వైభవంగా హనుమాన్ విగ్రహ ప్రతిష్ట మహోత్సవం...







**కబురు న్యూస్,బోధన్ డిసెంబర్ 26..**
బోధన్ మండలంలోని ఊట్పల్లి గ్రామంలో శివ పంచాయతన హనుమాన్ విగ్రహా ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం అత్యంత వైభవంగా,ఘనంగా నిర్వహించారు. గ్రామంలో శ్రీరామ భక్త హనుమాన్ నూతన మందిరం, విగ్రహా పునఃప్రతిష్టాపనలో భాగంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు మందిరంలో వివిధ పూజ కార్యక్రమాలు చేపట్టారు. పూజ కార్యక్రమంలో భాగంగా గురువారం గణపతి పూజ, యంత్ర ప్రతిష్టాపన, విగ్రహా ప్రతిష్టాపన కార్యక్రమాలు అత్యంత భక్తి శ్రద్ధలతో చేపట్టారు. ఈ సందర్బంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున విచ్చేసిన భక్తులకు మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఆలయ కమిటీ ప్రతినిధులు, భక్తులు, మహిళలు, యువకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# పేదలకు అందుబాటులోకి మెరుగైన వైద్య సేవలు

- విద్యా, వైద్యం,సాగు,తాగునీటి రంగాలకు ప్రాధాన్యత...
- ప్రభుత్వ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి వెల్లడి...
- కలెక్టర్ తో కలిసి చందూర్ లో పీ.హెచ్.సీ నిర్మాణానికి శంకుస్థాపన...
- స్థల దాతలకు ఘనంగా సత్కారం...






**కబురు న్యూస్,నిజామాబాద్,డిసెంబర్ 26 :**

సమాజంలోని పేద, బడుగు, బలహీన వర్గాలకు పైసా ఖర్చు లేకుండా మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తేవడమే లక్ష్యంగా పని చేస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, బాన్సువాడ శాసన సభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. నిజామాబాద్ జిల్లా బాన్సువాడ నియోజకవర్గంలోని చందూర్ మండల కేంద్రంలో రూ. 1.44 కోట్ల నిధులతో చేపట్టనున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణానికి పోచారం శ్రీనివాస్ రెడ్డి బుధవారం జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, రాష్ట్ర ఆగ్రోస్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజు తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పోచారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, విద్య, వైద్యం, సాగు, తాగునీరు, రవాణా, విద్యుత్ సరఫరా వంటి వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని అన్నారు. ఇందులో భాగంగానే నియోజకవర్గంలోని నస్రుల్లాబాద్, చందూర్ మండల కేంద్రాలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను మంజూరు చేయించామని తెలిపారు. నిజానికి ఏడాది క్రితమే చందూర్ కు పీ.హెచ్.సీ మంజూరైనప్పటికీ, స్థలం అందుబాటులో లేకపోవడంతో జాప్యం జరిగిందన్నారు. ఈ క్రమంలో స్థానికులైన చంద్రావతి-విద్యాసాగర్ దంపతులు ముందుకు వచ్చి స్వర్గీయ సుబ్బారావు పేరిట స్థలాన్ని దానం చేయడంతో పి హెచ్ సి నిర్మాణానికి మార్గం సుగమం అయ్యిందన్నారు. ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందుబాటులోకి రావాలనే సదాశయంతో సుమారు కోటి రూపాయల విలువ చేసే భూమిని అందించి తమ దాతృత్వాన్ని చాటుకున్నారని కొనియాడిన పోచారం, స్థల దాతలైన చంద్రావతి విద్యాసాగర్ దంపతులను స్థానికులతో కలిసి ఘనంగా సత్కరించారు. ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి స్వర్గీయ సుబ్బారావు పేరిట నామకరణం చేయడం జరుగుతుందని ప్రకటించారు. బాన్సువాడ నియోజకవర్గంలోని మోస్రా, హనుమాజీపేట్, పోతంగల్, రుద్రూర్ లలో ఇదివరకే పీహెచ్సీలు ఉండగా, కొత్తగా నస్రుల్లాబాద్, చందూర్ లకు మంజూరు చేయించామన్నారు. పేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందాలనే లక్ష్యంతో అన్ని మండల కేంద్రాలు, ఆయా గ్రామాలలో పీ.హెచ్.సీలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, ఆరోగ్య ఉపకేంద్రాలను అందుబాటులోకి తెచ్చామన్నారు. బాన్సువాడలో 100 పడకల ఆసుపత్రి భవనం స్థానంలో నూతన భవన సముదాయం నిర్మాణానికి 37 కోట్ల రూపాయలను ఖర్చు చేస్తున్నామని, దీనితో పాటు మరో వంద పథకాలతో మాతాశిశు ఆసుపత్రిని మంజూరు చేయించామని వివరించారు. వర్ని మండల కేంద్రంలో రూ. 13 కోట్లతో చేపట్టిన 30 పడకల ఆసుపత్రి నూతన భవన నిర్మాణం పనులు దాదాపుగా పూర్తయ్యాయని, త్వరలోనే దీనిని ప్రారంభించడం జరుగుతుందన్నారు. కోటగిరిలోని 10 పడకల ఆసుపత్రిని 50 పడకల స్థాయికి పెంచడం జరిగిందని, అవసరమైన అన్ని గ్రామాలలో పల్లె దవాఖానాలు, బస్తీ దవాఖానాలు, హెల్త్ సబ్ సెంటర్లను ఏర్పాటు చేయిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వపరంగా అవసరమైన అన్ని మౌలిక వసతులు, సదుపాయాలు కల్పించడం తమ బాధ్యత అని, అయితే వైద్యులు, సిబ్బంది ప్రజలకు అంకితభావంతో సేవలందించినప్పుడే పేదలకు ఉచితంగా మెరుగైన వైద్యం అందుతుందని, ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని పోచారం సూచించారు. విద్య, వైద్యంతో పాటు సెగ్మెంట్లో సాగునీటి రంగానికి పెద్దపీట వేశామన్నారు. నిజాంసాగర్ కాల్వల ఆధునికీకరణ కోసం రూ.900 కోట్లు వెచ్చించామని, డిస్ట్రిబ్యూటరీలకు మరో రూ. 200 కోట్లు ఖర్చు చేశామని వివరించారు. నిజాంసాగర్ ద్వారా నీటి సౌలభ్యత లేని చందూర్, కారేగాం, లక్ష్మాపూర్ వంటి గ్రామాల రైతాంగానికి సాగునీటి వసతి కోసం నిజాంసాగర్ కెనాల్ లో సుమారు 150 కోట్ల రూపాయలతో లిఫ్ట్ నిర్మాణం జరిపిస్తున్నామని తెలిపారు. దీనిద్వారా సుమారు 10 వేల ఎకరాలకు సాగు నీరు సమకూరుతుందని అన్నారు. అదేవిధంగా రూ.250 కోట్లతో చేపట్టిన సిద్ధాపూర్ రిజర్వాయర్ పనులు వేగంగా జరుగుతున్నాయని, ఈ రిజర్వాయర్ ద్వారా మరో 14 వేల ఎకరాలకు సాగునీటి సౌలభ్యం సమకూరుతుందని పోచారం తెలిపారు. రిజర్వాయర్ నిర్మాణంలో సుమారు 600 ఎకరాల అటవీ భూమి ముంపునకు గురవుతుండగా, ఆ మేరకు ఇతర ప్రాంతాలలో ప్రభుత్వ భూమిని అటవీ శాఖకు సమకూర్చేందుకు జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ చూపారని ఈ సందర్భంగా పోచారం స్థానికుల తరపున కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్రంలోనే ఎక్కడా లేని విధంగా బాన్సువాడ నియోజకవర్గానికి రూ. 5 వేల కోట్లతో 11 వేల ఇళ్లను మంజూరు చేశామని అన్నారు. ఇదివరకు గృహలక్ష్మి పథకం కింద మంజూరీలు తెలిపిన వారిలో సొంత స్థలాలు కలిగి ఉన్న అర్హులైన వారిని ప్రస్తుతం ఇందిరమ్మ ఇళ్ల పథకంలో లబ్ధిదారులుగా ఎంపిక చేసేందుకు ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ ను కోరారు.కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఎంతో విలువైన స్థలాన్ని దానం చేయడం గొప్ప విషయమని దాతలను అభినందించారు. వారి కోరిక మేరకు పీ.హెచ్.సీకి స్వర్గీయ సుబ్బారావు పేరిట నామకరణం చేసేందుకు అధికారికంగా ప్రొసీడింగ్స్ జారీ చేస్తామని అన్నారు. వైద్యులు, సిబ్బంది సేవాభావంతో విధులు నిర్వర్తిస్తూ ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలని సూచించారు. ప్రతిఒక్కరు సమయపాలన పాటిస్తూ, ఏ చిన్న ఫిర్యాదుకు ఆస్కారం లేకుండా బాధ్యతాయుతంగా పని చేయాలని, పేదలకు సేవలందించడమే పరమావధిగా భావించాలని హితవు పలికారు. జిల్లాకు కొత్తగా 8 అంబులెన్సులు కేటాయించగా, వాటిలో 3 అంబులెన్సులు బాన్సువాడ నియోజకవర్గానికే మంజూరు అయ్యాయని అన్నారు. ఇటీవల డీఎస్సీ ద్వారా కొత్తగా ఉపాధ్యాయుల నియామకాలు చేపట్టడంతో పాఠశాలల్లో టీచర్ల కొరత దాదాపుగా దూరమయ్యిందని, నాణ్యమైన విద్య అందుబాటులోకి వచ్చిందని తెలిపారు. రెసిడెన్షియల్ స్కూల్స్, హాస్టళ్లలో విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలనే సంకల్పంతో ప్రభుత్వం మెస్ చార్జీలు 40 శాతానికి పైగా పెంచుతూ, కొత్త మెనూను అమలు చేస్తోందని అన్నారు. మండల స్థాయి అధికారులు క్రమం తప్పకుండా సంక్షేమ వసతి గృహాలు, హాస్టళ్లను సందర్శిస్తూ మెనూ పక్కాగా అమలవుతోందా లేదా అన్నది పరిశీలించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారిణి డాక్టర్ రాజశ్రీ, పంచాయతీరాజ్ ఈ.ఈ శంకర్, ఎంపీడీఓ నీలావతి, మార్కెట్ కమిటీ చైర్మన్ సురేష్, మాజీ ఎంపిపి లావణ్య, మాజీ జెడ్పిటీసీ అంబర్ సింగ్, మాజీ సర్పంచ్ సాయిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే వివేకానంద్



- సంక్షేమ సంఘాలు కాలనీ అభివృద్ధికై పనిచేయాలి...

**కబురు న్యూస్,కుత్బుల్లాపూర్,డిసెంబర్ 26 :**

పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 130 - సుభాష్ నగర్ డివిజన్ జై శ్రీరామ్ నగర్ కాలనీ నూతన సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ,ముందుగా నూతన కార్యవర్గ సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. కాలనీ అభివృద్ధి బాధ్యత అటు అధికారులు,ప్రజా ప్రతినిధులతో పాటు ఇటు సంక్షేమ సంఘాలకు ఉన్నట్లయితే కాలనీ వేగవంతంగా అభివృద్ధి చెందుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో నూతన అధ్యక్షులు ఎస్.చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి వేణు ముదిరాజ్,కోశాధికారి ఏ.రాము ముదిరాజ్, వర్కింగ్ ప్రెసిడెంట్ యు.సాయి, వేణు గోపాల్, లోకేష్ రెడ్డి, గడ్డం రాంబాబు, బిక్షపతి చారి, బ్రహ్మయ్య, కోటేశ్వర్ రావు, రమేష్,గంగారాం, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి సీనియర్ బేస్ బాల్ పోటీలకు జిల్లా క్రీడాకారులు

**కవరు న్యూస్,నిజామాబాద్ స్పోర్ట్స్,డిసెంబర్ 26 :**




జగిత్యాల జిల్లాలో జరిగిన రాష్ట్ర బేస్ బాల్ పోటీలలో జిల్లా మహిళల జట్టు తృతీయ స్థానం పొందడంలో కీలకపాత్ర పోషించిన జిల్లా క్రీడాకారులు సుమలత,నిషా(సాంఘిక సంక్షేమ జూనియర్ కళాశాల సుద్దపల్లి) ఈనెల 26 నుండి 29 వరకు పంజాబ్ రాష్ట్రంలో జరగనున్న జాతీయ పోటీలకు ఎంపికై బయలుదేరినట్లు జిల్లా బేస్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు ఎల్ మధుసూదన్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి సొప్పరి వినోద్ కుమార్ తెలిపారు.ఈ సందర్భంగా తెలంగాణ బేస్ బల్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ శ్వేతా, ట్రెజరర్ డాక్టర్ చిన్నకృష్ణ జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ప్రభాకర్ రెడ్డి మరికంటి గంగా మోహన్ వాలీబాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బొజ్జ మల్లేష్ గౌడ్ తెలంగాణ సాంఘిక సంక్షేమ పాఠశాల జిల్లా స్పోర్ట్స్ కోఆర్డినేటర్ నీరజా రెడ్డి సుద్దపల్లి పాఠశాల ప్రిన్సిపల్ నళిని,అకాడమీ కోచ్ మౌనిక వ్యాయామ ఉపాధ్యాయులు జోష్ణ శ్రీలత జిల్లా సాఫ్ట్ బాల్ కోచ్ అనికిత్ నరేష్ క్రీడాకారులను అభినందించారు.

## న్యాయవాదులు ఇ ఫైలింగ్ నమోదు చేసుకోవాలి

**కబురు న్యూస్,నిజామాబాద్ లీగల్,డిసెంబర్ 26 :**




నిజామాబాద్ బార్ అసోసియేషన్ లో సభ్యులుగా ఉన్న జిల్లా న్యాయవాదులు ఇఫైలింగ్ చేసుకోవాలని బార్ అధ్యక్షుడు మల్లెపూల జగన్ మోహన్ గౌడ్ కోరారు.భారత సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు ఇ కోర్టు వెబ్ సైట్ లో పేరు నమోదు చేసుకుని వెబ్ సైట్ లోనే సివిల్ దావాలు, క్రిమినల్ కేసులలో బెయిలు దరఖాస్తులు చేసుకోవడానికి వీలు అవుతుందని ఆయన తెలిపారు. దరఖాస్తులు జిల్లా కోర్ట ఆవరణంలో ఉన్న ఇ కోర్టు సర్వీసెస్ ఆన్ లైన్ పోర్టల్ లో నే తెలంగాణ బర్ కౌన్సెల్ సర్టిఫికెట్ ఆఫ్ ప్రాక్టీస్ (%జుూా%) ఆధార్అడ్రస్ ప్రూఫ్ ఫోటో తోపాటు న్యాయవాదులు ప్రమాణం చేసి నమోదుకు అవకాశం ఉందని అన్నారు.ప్రతి న్యాయవాది ఇ పోర్టల్ ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు రాష్ట్ర హై కోర్టు ఆదేశం మేరకు జనవరి 15 లోగా న్యాయవాదులు అందరు తప్పక ఈ ఫైల్లింగ్ చేసుకోవాలని సూచించారు. అట్లాగే బార్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణ ఆదేశం మేరకు న్యాయవాదులందరూ డిసెంబర్ 31 లోపు సర్టిఫికెట్ ఆఫ్ ప్రాక్టీస్ ((%జుూా%) రెన్యువల్ సంబంధిత సర్టిఫికెట్లతో అప్లికేషన్లు బార్ కౌన్సిల్లో దరఖాస్తు చేసుకోవాలని న్యాయవాదులు అందరు తప్పక తమ వృత్తి నిర్వహణ సర్టిఫికెట్లను పొందాలని కోరారు.

## ఖని లో ఘనంగా జరిగిన సిపిఐ శత వార్షికోత్సవాలు

- అరుణ పతాకాలను ఆవిష్కరించిన సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గోషిక మోహన్ నగర కార్యదర్శి కే కనకరాజ్....





**కబురు న్యూస్, రామగుండం డిసెంబర్, 26:**

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ శత ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సిపిఐ నగర సమితి ఆధ్వర్యంలో శత వార్షికోత్సవాలను ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. శత వార్షికోత్సవాల ప్రారంభాన్ని పురస్కరించుకొని భాస్కరరావు భవన్లో సిపిఐ నగర కార్యదర్శి కామ్రేడ్ కే కనకరాజ్ ప్రధాన చౌరస్తాలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కామ్రేడ్ గోషిక మోహన్లు అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం సిపిఐ నగర కార్యదర్శి కామ్రేడ్ కే.కనక రాజ్ ,సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ మడ్డి ఎల్లా గౌడ్ కేంద్ర కార్యదర్శి కామ్రేడ్ కే.స్వామి లు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ భారత గడ్డపై 99 సంవత్సరాలు పూర్తి చేసుకుని వందవ సంవత్సరంలో అడుగుపెడుతున్న సందర్భంలో నగర ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ సిపిఐ పార్టీ 1925 డిసెంబర్ 26న ఉత్తరప్రదేశ్లోని కాన్పూర్లో ఆవిర్భవించిందని నాటి నుండి నేటి వరకు ప్రజా పోరాటంలో అలుపెరుగని పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు స్వతంత్రానికి పూర్వం ఆవిర్భవించిన కమ్యూనిస్టు పార్టీ సంపూర్ణ స్వతంత్రం కావాలని నినదించిందని నాటి స్వతంత్ర పోరాటం నుండి తెలంగాణ సాయుధ పోరాటం మలిదశ తెలంగాణ పోరాటం వరకు కమ్యూనిస్టు పార్టీ పోరాటం చరిత్రను నిలిచిపోతుందని పేర్కొన్నారు. భూమికోసం భుక్తి కోసం పేద ప్రజల విముక్తి కోసం పోరాడే ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో 4,500 మంది యువ కమ్యూనిస్టులను కోల్పోయిన మొక్కవోని ధైర్యంతో పోరాట జెండాను విడువని కమ్యూనిస్టు పార్టీ వేల గ్రామాల్లో 10 లక్షల ఎకరాల భూములను పేదలకు పంచిందని గుర్తు చేశారు రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో ఐదు డివిజన్లో నుండి సిపిఐ బరిలో నిలవడం ఉందని ప్రజల ఆదరించి ఐదు డివిజన్లలోని అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.శత వార్షికోత్సవాలను పురస్కరించుకొని రామగుండం నగరంలో భాస్కరరావు భవన్, ప్రధాన చౌరస్తా , ఎల్బీనగర్, లెనిన్ నగర్, కస్తూరిబాయ్ నగర్, ఫైవ్ ఇంక్లైన్ కాలనీ, బస్టాండ్ కాలనీ ,పవర్ హౌస్ కాలనీ, జనగామ , కొత్త కూరగాయల మార్కెట్ తో పాటు పలు డివిజన్లో సిపిఐ జెండాలు ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ డబ్ల్యూ బ్రాంచి కార్యదర్శి కామ్రేడ్ ఆరెల్లి పోషం, సిపిఐ నగర సహాయ కార్యదర్శి తాళ్లపల్లి మల్లయ్య ,మడికొండ ఓదేమ్మ, మాటెటి శంకర్ ,మార్కపురి సూర్య, టీ.రమేష్ కుమార్,పడాల కనకరాజు, రేణిగుంట్ల ప్రీతం, శనిగరపు చంద్రశేఖర్ సిరిసిల్ల మల్లేష్ ,రేణుక,తిరుమల, బోడగుంట కనకయ్య గంగారపు చంద్రయ్య జగన్, అబ్దుల్ కరీం, ఆసాల నవీన్,రాజమ్మ, విజయ,నర్మద సంబోదు కొమరయ్య,లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉక్రెయిన్‌కు మరిన్ని ఆయుధాలిస్తాం: జో బైడెన్

**కబురు న్యూస్, డెస్క్ : డిసెంబర్ 26:**
రష్యా- ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో కీవ్‌కు మరిన్ని ఆయుధాలు అందజేస్తామని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ పేర్కొన్నారు. క్రిస్మస్ వేళ ఉక్రెయిన్‌లోని పలు విద్యుత్ కేంద్రాలే లక్ష్యంగా రష్యా భీకర దాడులు చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే మాస్కో దాడుల నుంచి కీవ్‌ను రక్షించేందుకు అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఉక్రెయిన్‌కు మరిన్ని ఆయుధాలు అందిస్తామని వెల్లడించారు. దీనిపై ఇప్పటికే తాను రక్షణ మంత్రిత్వశాఖకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. 'ఉక్రెయిన్ ప్రజలు చలి నుంచి రక్షణ పొందకుండా ఉండడమే రష్యా దాడి వెనుక ఉద్దేశం. గ్రిడ్ వ్యవస్థను నాశనం చేసి వారికి విద్యుత్ సరఫరా అందకుండా మాస్కో కుట్ర పన్నింది' అని పేర్కొన్నారు.

మరికొన్ని రోజుల్లో బైడెన్ అధ్యక్ష పీఠం నుంచి వైదొలగనున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే ట్రంప్ అధికారంలోకి వచ్చేనాటికి ఉక్రెయిన్ కు మరింత ఎక్కువ సాయం అందించాలనే ఉద్దేశంతో బైడెన్ సర్కారు వరుస నిర్ణయాలు తీసుకుంటోంది. ఇప్పటికే 725 మిలియన్ డాలర్ల ప్యాకేజీని ప్రకటించగా.. దానికి అదనంగా మరో 988 మిలియన్ డాలర్ల ఆయుధ సామగ్రిని ఇస్తామని బైడెన్ కార్యవర్గం హామీ ఇచ్చింది. అమెరికా నుంచి కీవ్‌కు 2022 నుంచి ఇప్పటి వరకు 62 బిలియన్ డాలర్ల విలువైన ఆయుధాలు, ఇతర



సాయం అందిచారు.ఇటీవల కాలంలో ఉక్రెయిన్‌పై రష్యా దాడులను తీవ్రతరం చేసింది. దీనికి తోడు ఉత్తరకొరియా దళాలు మాస్కోకు సాయం అందిస్తుంది. దీంతో కీవ్ తనను రక్షించుకునేందుకు బైడెన్ కార్యవర్గం పెద్దమొత్తంలో ఆయుధాలను అందిస్తోంది. ఇక, క్రిస్మస్ పర్వదినాన ఉక్రెయిన్ దేశంలోని పలు విద్యుత్ కేంద్రాలను లక్ష్యంగా చేసుకుని రష్యా దాడులు చేసిన సంగతి తెలిసిందే. 70కి పైగా క్షిపణులు, 100కు పైగా డ్రోన్లతో విరుచుకుపడినట్లు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ తెలిపారు. అందులో 50 క్షిపణులను, పలు డ్రోన్లను తమ సేనలు కూల్చివేసినట్లు వెల్లడించారు.

# ఛార్లెస్ రాజ సింహాసనం త్యజించనున్నారా?

**కబురు న్యూస్, డెస్క్ : డిసెంబర్ 26:**
బ్రిటన్ రాజు మూడవ ఛార్లెస్ తన కుమారుణ్ని, కోడల్ని రాజు, రాణిగా పట్టాభిషేకం చేయించనున్నారా రాజు ఇటీవల తన కోడలు కేట్ మిడిల్టన్‌తో అంతరంగిక సమావేశాన్ని నిర్వహించడం ఆయన అంతరంగాన్ని సూచిస్తోందని అంతర్జాతీయ మీడియా వర్గాలు పేర్కొంటున్నాయి.

**కుమారుడికి పట్టాభిషేకం యోచనలో బ్రిటన్ రాజంటూ ప్రచారం**

**క్యాన్సర్‌తో ఆరోగ్యం క్షీణిస్తున్నందుకేనని**



చేకూర్చుతున్నాయి. విలియం రాజుగా సింహాసనాన్ని అధిష్టించే విషయంలో రాజ కుటుంబంలో కొంత కాలంగా చర్చలు జరుగుతున్నాయి. ఈ ఏడాది ఫిబ్రవరిలో క్యాన్సర్ బారినపడిన ఛార్లెస్ ఆరోగ్యం క్షీణిస్తున్న నేపథ్యంలో ఆయన పదవీ పరిత్యాగంపై ప్రచారం మరింత ఊపందుకుంది. మార్చిలో నిర్వహించిన ఓ సమావేశంలో కేట్ మిడిల్టన్ మాట్లాడుతూ తాను కూడా క్యాన్సర్‌తో బాధపడుతున్నట్లు వెల్లడించారు. చికిత్స కొనసాగుతున్న సమయంలో మామ, కోడలికి పరస్పర అనుబంధం బలపడిందని పలు మీడియా సంస్థలు పేర్కొన్నాయి. ప్రస్తుతం కేట్ క్యాన్సర్ నుంచి కోలుకొని ఇప్పుడిప్పుడే మళ్లీ ప్రజల్లోకి వస్తున్నారు.

**ఇప్పటి నుంచి సిద్ధమవుతున్న విలియం?**

మరోవైపు విలియం రాజ కిరీటాన్ని ధరించేందుకు సిద్ధమవుతున్నారని రాయల్ బయోగ్రాఫర్ బెడెల్ స్మిత్ చెప్పినట్లుగా పీపుల్ పత్రిక ఇటీవల ఓ కథనం వెలువడింది. "ప్రస్తుతం రాజు తన విధులను నిర్వహిస్తున్నప్పటికీ.. క్యాన్సర్ చికిత్స కారణంగా ఆయన కొన్ని పరిమితులకు లోబడి పనిచేయాల్సి వస్తోంది. దాంతో యువరాజు విలియంపై మరిన్ని అదనపు బాధ్యతలు పడ్డాయి. ఈ పరిణామాలు చూస్తుంటే ఊహించిన దానికంటే ముందుగానే విలియం-కేట్ బ్రిటన్ రాజు-రాణిగా బాధ్యతలు చేపట్టే అవకాశాలు కన్పిస్తున్నాయి. దీనికి వారు కూడా ఇప్పటి నుంచే సిద్ధమవుతున్నారు" అని స్మిత్ తెలిపారు.రాణి ఎలిజబెత్ మరణం తర్వాత ఆమె కుమారుడు మూడవ ఛార్లెస్ రాజుగా బాధ్యతలు చేపట్టారు. అయితే, 76 ఏళ్ల ఛార్లెస్ ఈ మధ్య తరచూ ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు. మరోవైపు క్యాన్సర్‌కు చికిత్స తీసుకుంటుండటంతో ఆయన ఆరోగ్యంపై రాజకుటుంబంలో ఆందోళనలు నెలకొన్నాయి. దీంతో వీలైనంత త్వరగా విలియంను రాజుగా ప్రకటించడానికి వారు చర్చలు జరుపుతున్నట్లు సమాచారం.

**ఊహాగానాలు**

ఇంగ్లండ్‌లోని సాండ్రింగ్‌హమ్ ఎస్టేట్‌లో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో
కుటుంబసభ్యులతో కలిసి పాల్గొన్న బ్రిటన్ రాజు ఛార్లెస్

లండన్: బ్రిటన్ రాజు మూడవ ఛార్లెస్ తన కుమారుణ్ని, కోడల్ని రాజు, రాణిగా పట్టాభిషేకం చేయించనున్నారా? రాజు ఇటీవల తన కోడలు కేట్ మిడిల్టన్‌తో అంతరంగిక సమావేశాన్ని నిర్వహించడం ఆయన అంతరంగాన్ని సూచిస్తోందని అంతర్జాతీయ మీడియా వర్గాలు పేర్కొంటున్నాయి. రాకుమారుడు విలియం ఆయన సతీమణి కేట్ మిడిల్టన్ రాజు-రాణిగా బాధ్యతలు నిర్వర్తించేందుకు ముందుగానే సిద్ధమవుతున్నట్లు కొద్దికాలంగా ప్రచారం జరుగుతోంది. తాజా పరిణామం ఆ ఊహాగానాలకు బలం

# సిరియా మాజీ అధ్యక్షుడు అసద్ సతీమణికి ప్రాణాంతక వ్యాధి..!

**కబురు న్యూస్, డెస్క్ : డిసెంబర్ 26:**
రష్యాలో ఆశ్రయం పొందుతున్న సిరియా మాజీ అధ్యక్షుడు అసద్ సతీమణి ప్రాణాంతక వ్యాధితో పోరాడుతున్నారు. తిరుగుబాటుదారులు ఆక్రమించడంతో అధికారం కోల్పోయిన సిరియా మాజీ అధ్యక్షుడు బషర్-అల్-అసద్ దేశాన్ని వీడి కుటుంబంతో సహా రష్యాలో ఆశ్రయం పొందుతున్నారు. తాజాగా ఆయన వ్యక్తిగత జీవితం గురించి మరో వార్త వెలుగులోకి వచ్చింది. అసద్ సతీమణి అస్మా ప్రాణాంతక క్యాన్సర్‌తో పోరాడుతున్నట్లు ఓ అంతర్జాతీయ మీడియా సంస్థ కథనం వెల్లడించింది.గత కొంతకాలంగా లుకేమియా తో బాధపడుతున్న అస్మా ప్రస్తుతం ఐసోలేషన్‌లో ఉంటూ చికిత్స పొందుతున్నారని టెలిగ్రాఫ్ కథనం పేర్కొంది. ఆమె పరిస్థితి విషమంగానే ఉన్నట్లు తెలిపింది. అస్మా ఈ వ్యాధి బారిన పడినట్లు మేలో నాటి సిరియా అధ్యక్ష కార్యాలయం వెల్లడించింది. కాగా.. 2019లో ఆమె రొమ్ము క్యాన్సర్‌ను జయించారు. ఏడాది పాటు చికిత్స తీసుకుని దాని నుంచి బయటపడ్డారు. ఆ తర్వాత కొన్నేళ్లకే ఆమె బ్లడ్ క్యాన్సర్ బారిన పడటం గమనార్హం.లండన్‌లోని సిరియన్ తల్లిదండ్రులకు జన్మించిన అస్మా అక్కడే పెరిగారు. కంప్యూటర్ సైన్స్‌ను అభ్యసించిన ఆమె కొంతకాలం పాటు ఓ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకింగ్ రంగంలో పనిచేశారు. ఆ తర్వాత 2000 సంవత్సరంలో తన 25వ ఏట సిరియాకు వచ్చారు. అదే ఏడాది అసద్‌ను వివాహం చేసుకున్నారు. వీరికి ముగ్గురు



సంతానం ఉన్నారు.కాగా.. సిరియాలో తిరుగుబాటు కారణంగా డిసెంబరు 8న అసద్ కుటుంబంతో కలిసి రష్యా కు వెళ్లిపోయిన సంగతి తెలిసిందే. నాటి నుంచి ఆయన మాస్కోలోని ఓ రహస్య ప్రాంతంలో శరణార్థిగా ఉంటున్నారు. అయితే, రష్యా అధికారులు మాత్రం ఆయనపై ఆంక్షలు విధించినట్లు వార్తలు వచ్చాయి. ఆయన ఆస్తులను ఫ్రీజ్ చేసి, మాస్కో వదలి వెళ్లొద్దని ఆదేశించినట్లు కథనాలు వెలువడ్డాయి. ఈ ఆంక్షలతో విసిగిపోయిన అసద్ సతీమణి ఆయన నుంచి విడాకులు కోరుతున్నట్లు ప్రచారం జరిగింది. ఇందు కోసం ఆమె కోర్టులో దరఖాస్తు చేసుకున్నట్లు వార్తలు వచ్చాయి. అయితే, వీటిని రష్యా అధ్యక్ష కార్యాలయం క్రెమ్లిన్ ఖండించింది.

# పండుముసలి సమాజంగా దక్షిణ కొరియా

**కబురు న్యూస్, డెస్క్ : డిసెంబర్ 26:**
దక్షిణ కొరియా జనాభా విపత్తును ఎదుర్కొంటోంది. దేశంలో ఒకవైపు అత్యల్ప జనన రేటు కొనసాగుతుండగా మరోవైపు ప్రతి ఐదుగురిలో ఒకరు 65 ఏళ్లు దాటినవారు ఉన్నారు.

**జనాభాలో 20 శాతం మంది 65 ఏళ్లు**



**పైబడినవారే**

సియోల్: దక్షిణ కొరియా జనాభా విపత్తును ఎదుర్కొంటోంది. దేశంలో ఒకవైపు అత్యల్ప జనన రేటు కొనసాగుతుండగా మరోవైపు ప్రతి ఐదుగురిలో ఒకరు 65 ఏళ్లు దాటినవారు ఉన్నారు. ఆసియా ఖండంలో అతి వయోవృద్ధ సమాజాల జాబితాలోకి చేరిన రెండో దేశం దక్షిణ కొరియా నిలిచింది. మొదటి స్థానంలో జపాన్ ఉంది. దక్షిణ కొరియా జనాభా 5.17 కోట్లు. ఇందులో 20 శాతం మంది 65 ఏళ్లు దాటినవారే. జనాభాలో 7 శాతం కన్నా ఎక్కువ మంది 65 ఏళ్లు దాటిన వారు ఉన్న దేశాన్ని ఐక్యరాజ్య సమితి వయోవృద్ధ సమాజం (ఏజింగ్ సొసైటీ)గా గుర్తిస్తుంది. ఈ వయోవర్గానికి చెందిన వారు జనాభాలో 14 శాతాన్ని మించితే అలాంటి దేశాలను పండుముసలి సమాజం గా గుర్తిస్తారు. మరోవైపు దక్షిణ కొరియా జననాల రేటు వేగంగా పడిపోతోంది. 2018 నుంచే దేశ జననాల రేటు 1 శాతం కన్నా తగ్గిపోయింది. 2023 నాటికి జననాల రేటు 0.7 శాతానికి చేరింది. దేశంలో జననాల రేటు పెంచేందుకు కార్పొరేట్ ప్రపంచం కూడా నడుం బిగించింది. బహుళజాతి సంస్థలైన శ్యామ్‌సంగ్, ఎల్జీ, హ్యుందాయ్ మోటార్స్ ప్రసూతి (మెటర్నిటీ) సెలవులు పెంచడం వంటి చర్యలు తీసుకోవడం ద్వారా జననాల రేటు పెంచేందుకు కృషి చేస్తున్నాయి. అయితే ఇలాంటి చర్యలేవీ ఇప్పటి వరకూ సత్ఫలితాలు ఇవ్వలేదు.

**తగ్గుతున్న వివాహాల సంఖ్య...**

దక్షిణ కొరియాలో వివాహాల సంఖ్య గణనీయంగా తగ్గుతున్నట్లు ఇటీవల పలు నివేదికలు వెల్లడించాయి. జీవనవ్యయం, నివాస ఖర్చులు భారీగా పెరగడం.. వివాహాలు తగ్గటానికి, జననాల రేటు క్షీణించేందుకు కారణాలని నిపుణులు అంచనా వేస్తున్నారు. పిల్లల సంరక్షణను కూడా సవాలుగా భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో పిల్లల సంరక్షణతోపాటు ప్రజలపై ఇంటిపనుల ఒత్తిడి తగ్గించేందుకు వీలుగా విదేశీ సహాయకులను అనుమతించాలని అక్కడి ప్రభుత్వం ఇటీవల నిర్ణయించింది.

# అమెరికా జాతీయ పక్షిగా బాల్డ్ ఈగల్

**కబురు న్యూస్, డెస్క్ : డిసెంబర్ 26:**
అగ్రరాజ్యం అమెరికా అధికారం, శక్తికి 242 ఏళ్లుగా ప్రతీకగా నిలుస్తున్న బాల్డ్ ఈగల్ (బట్టతల గద్ద/బట్టతల డేగ..తల నుంచి మెడ వరకూ తెల్లగా ఉండే పక్షి కావడంతో దానిని అలా వ్యవహరిస్తారు) ఆ దేశ జాతీయ పక్షిగా అధికారికంగా అవతరించిందిం

**242 ఏళ్లకు అధికారిక గుర్తింపు**

**బిల్లుకు అధ్యక్షుడు బైడెన్ ఆమోదం**

వాషింగ్టన్: అగ్రరాజ్యం అమెరికా అధికారం, శక్తికి 242 ఏళ్లుగా ప్రతీకగా నిలుస్తున్న బాల్డ్ ఈగల్ (బట్టతల గద్ద/బట్టతల డేగ..తల నుంచి మెడ వరకూ తెల్లగా ఉండే పక్షి కావడంతో దానిని అలా వ్యవహరిస్తారు) ఆ దేశ జాతీయ పక్షిగా అధికారికంగా అవతరించింది. ఇందుకు సంబంధించిన బిల్లుకు అధ్యక్షుడు జో బైడెన్ మంగళవారం ఆమోదం తెలిపారు. అమెరికా అధికారిక గుర్తుపై బాల్డ్ ఈగల్ చిత్రాన్ని 1782 నుంచి వినియోగిస్తున్నారు. ఆ ఏడాది నుంచే బాల్డ్ ఈగల్‌ను అమెరికా అధికార చిహ్నంగా గుర్తించింది.

# అఫ్ఘాన్‌పై పాక్ వైమానిక దాడి.. 46 మంది మృతి

**కబురు న్యూస్, డెస్క్ : డిసెంబర్ 26:**
తూర్పు అఫ్ఘానిస్థాన్ ప్రాంతంపై పాకిస్థాన్ జరిపిన వైమానిక దాడుల్లో 46 మంది మరణించారు. మృతుల్లో అత్యధికులు మహిళలు, పిల్లలేనని, మరో ఆరుగురి పరిస్థితి విషమంగా ఉందని అఫ్ఘానిస్థాన్‌లోని తాలిబన్ ప్రభుత్వ ప్రతినిధి ఒకరు బుధవారం ప్రకటించారు.పెషావర్: తూర్పు అఫ్ఘానిస్థాన్ ప్రాంతంపై పాకిస్థాన్ జరిపిన వైమానిక దాడుల్లో 46 మంది మరణించారు. మృతుల్లో అత్యధికులు మహిళలు, పిల్లలేనని, మరో ఆరుగురి పరిస్థితి విషమంగా ఉందని అఫ్ఘానిస్థాన్‌లోని తాలిబన్ ప్రభుత్వ ప్రతినిధి ఒకరు బుధవారం ప్రకటించారు. తూర్పు పక్తికా ప్రావిన్స్‌లోని బార్మల్ జిల్లాలో నాలుగు గ్రామాల్లో వైమానిక దాడులు జరిగాయి. తాలిబన్ రక్షణశాఖ ఈ దాడులను అనాగరిక చర్యగా పేర్కొంది. శరణార్థులే లక్ష్యంగా జరిపిన దాడికి బాధ్యులైనవారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించింది. దాడుల్లో వజీరిస్థాన్‌కు చెందిన శరణార్థులే ఎక్కువగా మరణించినట్లు సమాచారం. పక్తికా రాష్ట్రంలో మిలిటెంట్లకు శిక్షణ అందిస్తున్న శిబిరాన్ని ధ్వంసం చేసి తిరుగుబాటుదారుల్ని హతమార్చే లక్ష్యంతో ఈ దాడి జరిగిందని పాకిస్థాన్ భద్రతా వర్గాలు వెల్లడించాయి.

# భారత్‌పై 'వాటర్ బాంబ్'.. సరిహద్దు వద్ద అతిపెద్ద జలవిద్యుత్ ప్రాజెక్టుకు చైనా శ్రీకారం!

**కబురు న్యూస్, డెస్క్ : డిసెంబర్ 26:**
భారత్‌కు నష్టమని తెలిసినప్పటికీ.. బ్రహ్మపుత్ర నదిపై భారీ జలవిద్యుత్ ప్రాజెక్టు నిర్మాణానికి చైనా సిద్ధమైంది. తాజాగా ఈ ప్రతిపాదనలకు ఆమోదం తెలిపినట్లు ఆ దేశ మీడియా కథనాలు వెల్లడించాయి. బీజింగ్: ప్రపంచంలోనే అతిపెద్ద జలవిద్యుత్ డ్యామ్ నిర్మాణానికి చైనా ఆమోదం తెలిపింది. టిబెట్ తూర్పు అంచులో యార్లంగ్ జంగ్బో నది దిగువ భాగంలో ఈ జలాశయాన్ని నిర్మించనున్నట్లు అక్కడి మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఈ ప్రాజెక్టు విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 300బిలియన్ కిలోవాట్ అవర్స్ అని 2020లో ఆ దేశానికి చెందిన పవర్ కన్‌స్ట్రక్షన్ కార్పొరేషన్ అంచనావేసింది. ప్రస్తుతం చైనాలో ఉన్న అతి పెద్దదైన త్రీగోర్జెస్ డ్యామ్ సామర్థ్యం 88.2 బిలియన్ కిలోవాట్ అవర్స్. అంటే కొత్త జలాశయం సామర్థ్యం దానికి మూడురెట్లు అధికం.టిబెట్‌లో జన్మించిన బ్రహ్మపుత్ర నది (దీనిని టిబెట్‌లో యార్లంగ్ జంగ్బోగా పిలుస్తారు) భారత్ గుండా బంగ్లాదేశ్‌లోకి ప్రవహిస్తోంది. మన దేశంలోని ఈశాన్య రాష్ట్రాలకు ఇది వరదాయిని. ఈ నదీ జలాల ప్రవాహతీరు, పంపిణీ వంటి అంశాలపై సమాచార మార్పిడి కోసం భారత్-చైనా మధ్య ఒప్పందం ఉంది. వర్షాకాలంలో ఈ నదికి విపరీతంగా వరదలు వస్తుంటాయి. ముఖ్యంగా బంగ్లాదేశ్‌లో అపారనష్టాన్ని కలగజేస్తుంటాయి. ఒప్పందం ప్రకారం మే 15వ తేదీ నుంచి అక్టోబరు 15వ తేదీ వరకు బ్రహ్మపుత్ర జలసంబంధ (హైడ్రలాజికల్) విషయాల్ని ఎగువనున్న చైనా దిగువనున్న భారత్‌తో పంచుకోవాల్సి ఉంది.
ముఖ్యంగా వరదలొచ్చే అవకాశం ఉన్నప్పుడు నదీ మట్టాల్ని దిగువనున్న దేశాలకు తెలియజేయాలి. కానీ, ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలు పెరిగిన తర్వాత చైనా ఆ సమాచారాన్ని భారత్‌కు సరిగా ఇవ్వడంలేదు. బ్రహ్మపుత్ర నదీ జలాలపై తొలిసారిగా 2002లో ఇరుదేశాల మధ్య ఒప్పందం కుదిరింది. ఆ తర్వాత 2008, 2013, 2018లో నాటి పరిస్థితులకు అనుగుణంగా మార్పులు చేశారు. చివరి సారిగా కుదిరిన ఒప్పందం 2023తో ముగిసింది. ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో ఆ తర్వాత కొత్త ఒప్పందం జరగలేదు. ఈ తరుణంలో ప్రాజెక్టు నిర్మాణానికి చైనా సిద్ధమవడం కలవర పెడుతోంది.ఒక వేళ చైనా ప్రతిపాదిత ప్రాజెక్టును పూర్తి చేస్తే భారత్‌కు పక్కలో బల్లెంలా మారే ప్రమాదముంది. ఎండాకాలంలో బ్రహ్మపుత్ర నీటిని మళ్లించేందుకు బీజింగ్‌కు అవకాశం ఏర్పడుతుంది. దీంతో అస్సాం, అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రాల ప్రజలు తీవ్ర నీటి ఎద్దడిని ఎదుర్కొనే ప్రమాదముంది. మరోవైపు వర్షాకాలంలో బ్రహ్మపుత్ర నదికి భారీగా వరద ఉంటుంది. ఒకేసారి పెద్దమొత్తంలో నీటిని విడుదల చేస్తే.. దిగువనున్న ప్రాంతాలు ముంపునకు గురవుతాయి. ఈ ప్రాజెక్టు భారత్-చైనా సరిహద్దుకు కేవలం 30కి.మీ దూరంలోనే ఉంది. అందువల్ల రక్షణ పరంగానూ భారత్‌కు సమస్యలు పొంచి ఉన్నాయి.

## శబరి గిరీశుడి మహా పడిపూజకి ఆహ్వానం



కబురు న్యూస్, డిసెంబర్ 26

మల్లాపూర్ మండల కేంద్రంలో రేపు అనగా శుక్రవారం జగన్మాత లోకమాత అయిన వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ ప్రాంగణంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ జరగనుంది ఇట్టి విషయమై మెట్పల్లి డివిజన్ ఆర్యవైశ్య మహాసభ చైర్మన్ శివ శ్రీనివాసగుప్త అలాగే ఆర్యవైశ్య జిల్లా సంఘం ఉపాధ్యక్షులు సోమ అశ్విన్ కుమార్ గుప్తా సంయుక్తంగా అయ్యప్ప స్వాములకు మండల ప్రజలకు రేపు జరగబోయే చౌడాల వినోద్ గురు స్వామి ఆధ్వర్యంలో నిర్వహించబోయే మహా పడిపూజకు భక్తులందరికీ స్వాములందరికీ ఆర్యవైశ్య మహాసభ తరపున ఆహ్వానం పలికారు రేపు జరగబోయే పడిపూజలో సాంస్కృతిక కార్యక్రమాలు అయ్యప్ప భజన అయ్యప్ప గీతాలపన అయ్యప్ప శరణు ఘోష మరియు మెట్ల పూజ వీటన్నింటిని తిలకించి పాత్రులు కాగలరని పేర్కొన్నారు ఇంతటి అంగరంగ వైభవానికి అయ్యప్ప మహా ఘట్టానికి మేడి వారి వైశ్య కుటుంబం మేడి విశ్వనాథం సువర్ణ దంపతుల చిన్న కుమారుడైన మేడి సురేందర్ వజ్ర దంపతులు అలాగే చిరంజీవిలు వారి కుమారుడు మణిశంకర్ కుమార్తె భువనేశ్వరి ఆర్థికంగా నిలబడి ఇట్టి మహా ఘట్టాన్ని కన్నుల పండుగగా నిర్వహించనున్నారు అలాగే ఈ మేడి కుటుంబం గతంలో అనేక దేవాలయాలకు వారు చిరస్మరణీయమైన సేవలు చేశారు ఇట్టి మహా ఘట్టానికి స్వాములు మండల ప్రజలు భక్తిశ్రద్ధలతో హాజరై కృపకు పాత్రులు కాగలరని వైశ్య సంఘం ప్రకటించినది

## గన్నేరువరంలో ఘనంగా సిపిఐ పార్టీ ఆవిర్భావ దినోత్సవవేడుకలు...

కబురు న్యూస్, గన్నేరువరం డిసెంబర్ 26



గన్నేరువరం మండలకేంద్రంలో భారత కమ్యూనిస్ట్ పార్టీ జెండా ఎగురావేయడం జరిగింది. ఈరోజుతో సిపిఐ పార్టీ పుట్టి 99 సంవత్సరాలు పూర్తి చేసుకొని 100 వ సంవత్సరంలో కి అడుగు పెడుతున్న సందర్బంగా పార్టీ కార్యకర్తలు సభ్యులు జెండా ఆవిష్కరించి ఘనంగా ఉత్సవాలు జరుపుకున్నారు. పార్టీ ప్రజల కోసం ప్రజల శ్రేయస్సు కోసం ఎన్నో ఉద్యమాలు ఎన్నో పోరాటాలు ఎన్నెన్నో సమరాలు ఆనాటి నుండి ఇప్పటివరకు అలుపెరగకుండా నిత్యం పోరాటాలు చేస్తూనే ఉంటుంది. సిపిఐ పార్టీఅని అన్నారు. భవిష్యత్తులో మరెన్నో పోరాటాలు చేస్తూనే ఉంటుంది అని అన్నారు. సీనియర్ నాయకులు బోయిని మల్లయ్య, జాలి గోపయ్య కు పార్టీ నాయకులు శాలువాతో సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో మండల కార్యదర్శి కాంతలా అంజిరెడ్డి, సహాయ కార్యదర్శి చొక్కాల శ్రీశైలం, కోశాధికారి ఘర్షకుర్తి శ్రీనివాస్, మండల నాయకులు బోయిని మల్లయ్య, కూన మల్లయ్య, జాలి గోపయ్య, ఎండీ నయీమ్, పిప్పల కనుకయ్య, కోతి సంపత్, రాపోలు రాజమల్లు, బోయిని తిరుపతి, మోలుగురి ఆంజనేయులు, గాజులు తిరుపతి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లాపూర్ మండల కేంద్రంలో ఉన్న మల్లన్న టెంపుల్ కు ప్రొసీడింగ్ అందజేత

కబురు న్యూస్, డిసెంబర్ 26



మల్లాపూర్ మండల కేంద్రంలో శ్రీ మల్లికార్జున దేవస్థానం( మల్లన్న గుడి) అభివృద్ధి నిమిత్తం నిజామాబాద్ ఎంపీ నిధుల నుండి మూడు లక్షల రూపాయలు మంజూరు చేసినారు ఇట్టి నిధులకు సంబంధించి మల్లాపూర్ మండల బిజెపి అధ్యక్షులు గోపిడి శ్రీనివాస్ రెడ్డి యాదవ కుల సంఘానికి స్థానిక మల్లన్న గుడి ఆవరణలో ప్రొసీడింగ్ కాపీని అందజేశారు ఇట్టి కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు తో పాటు బండి స్వామి లవంగ శివ అఖిల భారత యాదవ సంఘం మండల అధ్యక్షులు సంఘ రాజన్న యాదవ సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ రాజ గంగారం సంఘ సభ్యులు శైలేంద్ర మధు అరగంటి రాజేందర్ అరికెంటి గంగ మల్లయ్య పాల్గొన్నారు

## పద్మశాలి సంఘ భవనం ప్రహరీ గోడకు నిధులు మంజూరు చేయండి

కబురు న్యూస్, డిసెంబర్ 26



మల్లాపూర్ మండల కేంద్రంలో గల నంది చౌరస్తా పద్మశాలి సంఘ భవనానికి సంబంధించిన ప్రహరీ గోడ నిర్మాణ నిమిత్తం ఈరోజు మల్లాపూర్ మండల పర్యటనలో గల కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు గారికి మల్లాపూర్ నంది చౌరస్తా పద్మశాలీలు ఆ యొక్క సంఘ భవన ప్రహరి నిధుల మంజూరుకు వినతిపత్రం సమర్పించినారు ఇట్టి వినతి పత్రంలో ఇప్పటివరకు మేము అరకొర నిధులతో సంఘ భవనం నిర్మించుకున్నాం ఇట్టి భవన ప్రహరీ నిర్మాణానికి నిధులు మంజూరు చేయించాలని కోరారు ఇట్టి కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షులు ఎల్లాల జలపతి రెడ్డి మల్లాపూర్ దేవాదాయ కమిటీ అధ్యక్షులు అలాగే అఖిల భారతీయ యాదవ సంఘం మల్లాపూర్ మండల అధ్యక్షులు సంఘ రాజన్న పద్మశాలి సంఘం మండల అధ్యక్షులు సిరిపురం రవీందర్ మోర సతీష్ పాల్గొన్నారు

# ఆస్తులు కాజేశారు...

# అంతిమ సంస్కారం మరిచారు...

- మాయమైపోయిన మానవత్వం...
- కర్కోటకులుగా మారిన కొడుకులు..
- శభాష్ పోలీస్ అంటూ ప్రశంశలు...



కబురు న్యూస్, న్యూస్ జగిత్యాల: డిసెంబర్ 25

కన్నా పేగు బంధం కాకున్నా కళ్ళల్లో పెట్టి చూసుకుంది...
కన్నవారి కన్నా పెంచిన ప్రేమలో ఆమెకు ఈ అమ్మనే సాటి...
కన్న పేగు కాదన్న పెంచిన మమకారంతో ఆమె సర్వం త్యాగం చేసింది...
అన్ని వారేనని నమ్మింది...చివరకు తనకే ఎలాంటి గూడు తోడు లేక కానరాని లోకాలకు పయనం అయింది.. ఆ అమ్మ తనం అవకాశ వాదులుగా మారుతారని అనుకోలేదు.. ఆమె యావదాస్తిని పంచుకున్నారు.. ఆస్థుల్లో వాటాలు వేసుకున్నారు... చివరి దశలో అమ్మను పోశించడంలో వంతులు పెట్టుకున్నారు.... అపుడే ఆ అమ్మ మనసు ను చిదిమివేశారు... చివరకు అమ్మ అంత్యక్రియలకు కూడా రాకపోవడం అనాధ శవం లా అనంతలోకాలకు వెళ్ళింది....""""మాయమైపోతున్నాడమ్మ మనిషన్నవాడు""""" అన్న ఒక మహాకవి వ్రాతలకు ఆ పాశవిక కొడుకులు నిదర్శనం అయ్యారు...

వివరాల్లోకి వెళితే..

జగిత్యాల పట్టణంలోని సదుల సత్తవ్వ 85 ఏళ్ళ వయసులో పదరాని కష్టాలు పడి చివరకు తనువు చాలించింది. ఆమె భర్త లక్ష్మణ్ 20 ఏళ్ల క్రితం మరణించాడు. వీరికి సంతానం లేకపోవడంతో భర్త లక్ష్మణ్ సోదరుడి కొడుకులనే తన కొడుకులుగా భావించి తన ఆస్తుల అన్ని ఇద్దరు పెంపుడు కొడుకులకు రాసిచింది. తన ఇల్లు భూమిని కూడా వారికే అప్పజెప్పింది. అయితే సత్తవ్వను పెంపుడు కొడుకులిద్దరూ నెల వారిగా వాటాలు వేసుకుని చూసుకున్నారు. ఆమె అనారోగ్యానికి గురి కావడం తో పెంపుడు తల్లిని ఆసుపత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ మంగళవారం సాయంత్రం మృతి చెందింది.ఆమె మృతదేహాన్ని ఆసుపత్రి సిబ్బంది సొంత ఇంటికి తీసుకురాగా ఇంటికి తాళం వేసి ఉండడంతో చాలా సేపు అలాగే ఉంచారు. ఈ విషయాన్ని పోలీస్ లకు తెలపడంతో వారు అక్కడకు చేరుకుని ఇంటికి వేసిన తాళం పగలగొట్టించి ఆ అవ్వ శవాన్ని లోపల ఉంచారు. ఓ పెంపుడు కొడుకు ఇంట్లో శుభ కార్యం ఉందని ఇంటికి తీసుకెళ్లడం కుదరదు అనగా,ఇంకో కొడుకు కనీసం కన్నెత్తి కూడా చూడలేదు.మాయమైపోయాడు మనిషన్నవాడు... అన్న పాట ఈ సంఘటన నిదర్శనమని స్థానికులు చెప్పుకొచ్చారు. చివరకు అంతిమ సంస్కారం బయటవారే నిర్వహించి ఔదార్యం చాటుకున్నారు. స్థానిక ఎస్ ఐ గీతారెడ్డి ఎంత వారించినా పెంపుడు కొడుకులు వినకపోవడం మానవత్వం మంటగలసిపోయిందని ఆమె అన్నారు.ఆస్తుల పంపకాలు చేసుకున్నారు కానీ ఆఖరి మజిలీ లో ఆమడదూరంగా ఉన్న ఇలాంటి కర్కోటకులు కూడా ఎప్పటికైనా తనువు చాలించే వారేనని వారికి ఇలాంటి పరిస్థితి రావాలని స్థానిక ప్రజలు శాపనార్థాలు పెట్టారు.శభాష్ పోలీస్.... జగిత్యాల పోలీస్ లు కర్కశ పెంపుడు కొడుకుల దాష్టికానికి సరైన శిక్ష వేశారు.సుమటో గా తీసుకుని కేసును బుక్ చేసి మానవీయత ను చాటుకున్నారు. ఈ కేసు కట్టడంతో జగిత్యాల పోలీస్ శాఖను శభాష్ పోలీస్ అంటూ పలువురు ప్రశంసించారు.

# న్యూడెమోక్రసీ పార్టీల విలీన సభ ను జయప్రదం చేయండి

-అఖిల భారత రైతు-కూలి సంగం జిల్లా అధ్యక్షులు మెరుగు చంద్రయ్య
-హైదరాబాదులో జరిగే విలీన సభ పోస్టర్ ఆవిష్కరించిన మెరుగు చంద్రయ్య గౌడ్..



కబురు న్యూస్, రామగుండం డిసెంబర్, 26:

పెద్దపల్లి జిల్లా రామగుండం మండలం సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ పిలుపు మేరకు పార్టీ మండల కార్యదర్శి కొల్లూరి మల్లేష్ అధ్యక్షతన డిసెంబర్ 28వ తారీఖున హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో న్యూడెమోక్రసీ పార్టీల విలీన సభను జయప్రదం చేయాలని కోరుతూ రామగుండం అంబేద్కర్ చౌక్ వద్ద వాల్ పోస్టర్ల ఆవిష్కరణ చేయడం జరిగింది, అనంతరం "ఏ ఐ కే ఎం ఎస్" జిల్లా అధ్యక్షులు మేరుగు చంద్రయ్య హాజరై మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో ఈ దేశంలో మత విద్వేషాలు, దోపిడి పీడన లేని వ్యవస్థకై పోరాడుతున్న విప్లవ సంస్థల ఐక్యత అత్యంత అవసరమని, ఇందులో భాగంగానే రెండు న్యూడెమోక్రసీ పార్టీలు ఐక్యమై విలీన సభను 2024.డిసెంబర్.28న జరుపుకుంటున్నయని దీనికి ప్రజలు, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈవిలీన సభకు ప్రధాన వక్తగా సీపీఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి దర్శన్ సింగ్ ఖట్కర్ హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో "పి వై ఎల్" రాష్ట్ర నాయకులు ఆరుమూళ్ళ తిరుపతి, జిల్లా ఉపాధ్యక్షుడు సమ్మెట తిరుపతి, అఫ్జల్, రాజు, రమేష్, మల్లయ్య, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ప్రధానమంత్రి వాజ్పేయి జయంతి వేడుకలు.

.. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ.



కబురు న్యూస్, ప్రతినిధి,మెట్ పల్లి,డిసెంబర్ 25.

జగిత్యాల జిల్లామెట్పల్లి బిజెపి పార్టీ కార్యాలయంలో భారతదేశ మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారి వాజ్ పెయి జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ మహనీయునికి మెట్పల్లి పట్టణ అధ్యక్షులు బొడ్ల రమేష్ ఆధ్వర్యంలో ఆయన ఫోటోకు పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించడం జరిగింది . అనంతరం ప్రభుత్వ హాస్పిటల్ లో రోగులకు పండ్లు పంపిణీ చేయడం జరిగిందని రమేష్ తెలిపారు..అటల్ బిహారీ వాజ్పేయి చేసిన సేవలను వివరించడం జరిగింది నేషనల్ హైవేలు కానీ ఉపాధి హామీ పథకం కానీ కార్గిల్ యుద్ధం .అణు పరీక్షలు మరి ఇంకా ఎన్నో పథకాలు ప్రజలకు చేరువయ్యే విధంగా చూసిన గొప్ప మహనీయుడు అటల్ అటల్ బిహారీ వాజ్పేయి అని గుర్తు చేసుకోవడం జరిగింది .ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ చెట్లపల్లి సుఖేందర్ గౌడ్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి యాదగిరి బాబు, జిల్లా అధికార ప్రతినిధి వడ్డేపల్లి శ్రీనివాస్, పార్లమెంట్ కోకన్వీనర్ గుంటుక సదాశివం ,బీజేవైఎం రాష్ట్ర కార్యకర్త సభ్యులు దోనికిల నవీన్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చెట్లపల్లి మీనా బీజేవైఎం పట్టణ అధ్యక్షులు సుంకేటి విజయ్ , తప్పెట రజిని చింతల శ్రీకర్ గౌడ్ తోకల సత్యనారాయణ ,జుంగుల అనిల్ గౌడ్ బొడ్ల నాగేష్ ,కలాలి రాజిరెడ్డి బోడ్ల ఆనంద్, పన్నాల రాఘవరెడ్డి, తునికి వేణుగోపాల్, కొండ్లెపు శ్రీనివాస్, మద్రి నందకిషోర్ , భాస్కర్,బోడ్ల గౌతం, దండికే నరసయ్య, ఉమేష్. దత్తు క్రాంతి తదితరులు పాల్గొన్నారు

# నువ్వు ప్రధాని ఎందుకు కాకూడదు.. కెనడా ఐస్ హాకీ క్రీడాకారుడిని అడిగిన ట్రంప్

**కబురు న్యూస్, డెస్క్ : డిసెంబర్ 26**

కెనడాకు చెందిన ఓ ఐస్ హాకీ క్రీడాకారుడిని ఆ దేశ ప్రధానిగా పోటీ చేయాల్సిందిగా అమెరికా కాబోయే అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కోరారు. కెనడా ప్రధాని ట్రూడోను వెక్కిరించే ఏ అవకాశాన్ని అమెరికా కాబోయే అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వదలడంలేదు. తాజాగా మరోసారి ట్రోల్ చేశారు. ఆ దేశానికి చెందిన ఓ ఐస్ హాకీ క్రీడాకారుడిని ప్రధాని పదవికి పోటీ చేయమని సలహా ఇచ్చినట్లు ప్రకటించారు. ఈ మేరకు ట్రూత్ సోషల్ వేదికగా పోస్టు పెట్టారు."ఐస్ హాకీలో 'ది గ్రేట్ వన్'గా పేరున్న వేన్ గ్రేట్జ్కీతో భేటీ అయ్యాను. ప్రధానిగా ఎందుకు పోటీ చేయొచ్చుకదా.. త్వరలోనే గవర్నర్ ఆఫ్ కెనడా అవ్వొచ్చని అతడిని అడిగాను. ప్రచారం అవసరం లేకుండానే గెలుస్తావని చెప్పాను. కానీ, అతడు ఆసక్తి చూపలేదు. ఆయన పోటీ చేయాలని కోరుతూ ఆ దేశ ప్రజలు ఉద్యమం చేయాలని భావిస్తున్నా. చూడటానికి చాలా సరదాగా ఉంటుంది" అని రాసుకొచ్చారు. ట్రంప్‌ను మార్-ఎ-లాగో ఎస్టేట్‌లో గ్రెట్జ్కీ కుటుంబసభ్యులతో సహా కలిశారు.తాను అధికారం చేపట్టాక



కెనడా, మెక్సికోలపై 25 శాతం సుంకం విధించనున్నట్లు ట్రంప్ ప్రకటించడం సంచలనం సృష్టించింది. దీంతో వెంటనే అమెరికాకు పయనమైన జస్టిన్ ట్రూడో.. ట్రంప్‌తో భేటీ అయ్యారు. సుంకాలు, వాణిజ్య లోటు, వలసలు, డ్రగ్స్ అక్రమ రవాణా అంశాలపై వారు చర్చించారు. ఈ సమయంలోనే కెనడా 51వ రాష్ట్రంగా అమెరికాలో చేరాలని ట్రూడో కు చురకలంటించారు.

# ఉక్రెయిన్‌తో యుద్ధం అంతతేలిగ్గా ఆగదు: రష్యా విదేశాంగ మంత్రి

**కబురు న్యూస్, డెస్క్ : డిసెంబర్ 26**



ఉక్రెయిన్‌తో ఏదైనా సంధి జరగాలంటే తమ దేశ భద్రతకు కచ్చితమైన హామీ ఉండి తీరాల్సిందేనని రష్యా తేల్చిచెప్పింది. ఉక్రెయిన్‌తో యుద్ధం తేలిగ్గా ఆపేదిలేదని రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్రోవ్ గురువారం తేల్చిచెప్పారు. రష్యా, పొరుగు దేశాల్లో సుదీర్ఘకాలం శాంతి నెలకొనేలా చట్టబద్ధమైన ఒప్పందాన్ని మాస్కో కోరుకుంటోందని పేర్కొన్నారు. ఇప్పట్లో సంధికి మార్గాలు కనిపించడంలేదన్నారు. ఒక వేళ బలహీనమైన ఒప్పందం చేసుకొంటే.. పశ్చిమ దేశాలు మళ్లీ ఉక్రెయిన్‌కు ఆయుధ సరఫరా చేసి బలోపేతం చేస్తామని రష్యా అనుమానిస్తున్నట్లు తెలిపారు."రష్యా భద్రతకు హామీ ఇచ్చే షరతులన్న చట్టపరమైన ఒప్పందం మాకు అవసరం. ఆ సంధిని ఉల్లంఘించలేని విధంగా దానిని తయారు చేయాలి. అదే సమయంలో మా పొరుగు దేశాల భద్రతను కూడా దృష్టిలో పెట్టుకోవాలి" అని లావ్రోవ్ పేర్కొన్నారు. ఇక ఇటీవల తిరుగుబాటు చోటు చేసుకొన్న సిరియాపై తాజాగా లావ్రోవ్ స్పందిస్తూ.. ఆ దేశ కొత్త పాలకులు మాస్కోతో దీర్ఘకాలం వ్యూహాత్మక సంబంధాలను కోరుకుంటున్నారు. దీనిపై క్రెమ్లిన్ ప్రతినిధి యూరీ ఉస్కోవ్ ఇటీవల మాట్లాడుతూ తాము సిరియా పాలకులతో దౌత్య, సైనిక స్థాయిలో సంప్రదింపులు చేపట్టామని తెలిపారు.ఇప్పటికే రష్యా అధ్యక్షుడు పుతిన్ కూడా ఉక్రెయిన్‌తో కాల్పుల విరమణ ఒప్పందంపై అమెరికా కాబోయే అధ్యక్షుడు ట్రంప్‌తో చర్చించేందుకు సానుకూలంగా ఉన్నట్లు పేర్కొన్నారు. అదే సమయంలో భూభాగాలను వదులుకోవడానికి, కీవ్ నాటోలో చేరడానికి తాము అంగీకరించమని తేల్చిచెప్పిన విషయం తెలిసిందే.

# పాక్ సరిహద్దుకు 15వేల మంది తాలిబన్ ఫైటర్లు!

**కబురు న్యూస్, డెస్క్ : డిసెంబర్ 26**



పొరుగుదేశాలు పాకిస్థాన్-ఆఫ్ఘనిస్థాన్‌ల మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొని ఉంది. అఫ్గాన్‌పై పాక్ చేసిన వైమానిక దాడులే అందుకు కారణం. ఈ నేపథ్యంలో ఓ కీలక విషయం వెలుగులోకి వచ్చింది. పాక్ సరిహద్దువైపుగా 15వేల మంది తాలిబన్ ఫైటర్లు కదులుతున్నారని మీడియా కథనాలు వెల్లడించాయి. కాబుల్, కాందహార్, హెరాత్ నుంచి పాక్‌కు చెందిన ఖైబర్ ఫఖ్తుంఖ్వా ప్రావిన్స్‌ను కలిపే బోర్డర్‌వైపు వెళ్తున్నారని పేర్కొన్నాయి.అఫ్గాన్‌లోని తూర్పు పక్తికా ప్రావిన్స్‌లోని బార్మల్ జిల్లాలో నాలుగు గ్రామాలే లక్ష్యంగా పాక్ వైమానిక దాడులు చేసిన సంగతి తెలిసిందే. ఇందులో 46 మంది చనిపోయారు. ఈ దాడులను అనాగరిక చర్యగా తాలిబన్ రక్షణశాఖ పేర్కొంది. వీటికి పాల్పడిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించింది. ఈ దాడుల్లో వజీరిస్థానీ శరణార్థులే ఎక్కువగా మరణించినట్లు సమాచారం. పక్తికా రాష్ట్రంలో మిలిటెంట్లకు శిక్షణ అందిస్తున్న శిబిరాన్ని ధ్వంసం చేసి తిరుగుబాటుదారుల్ని హతమార్చే లక్ష్యంతో ఈ దాడి జరిగిందని పాకిస్థాన్ భద్రతా వర్గాలు వెల్లడించాయి.

అటు అఫ్గాన్‌ను తాలిబన్లు ఆక్రమించుకున్న తర్వాత సరిహద్దులో ఉద్రిక్త పరిస్థితులు నెలకొని ఉన్నాయి. ఇటు అఫ్గాన్-పాక్ సరిహద్దు నుంచి కార్యకలాపాలు నిర్వహిస్తోన్న తెహ్రీక్ ఇ తాలిబన్ పాకిస్థాన్ గ్రూప్ తలనొప్పిగా మారింది. ఇవి వేర్వేరే కానీ రెండింటి మధ్య స్నేహం ఉంది. అక్కడ తాలిబన్లు అధికారంలోకి వచ్చిన తర్వాత నుంచి టీటీపీ గ్రూప్ ఇస్లామాబాద్‌కు వ్యతిరేకంగా పాక్ భద్రతా సిబ్బంది, ప్రజలు లక్ష్యంగా దాడులు చేస్తోంది. కాబుల్‌లో దాని మిత్రులు మాదిరిగానే టీటీపీ పాక్‌లో ఇస్లామిక్ ఎమిరేట్‌ను స్థాపించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇలా తాను పెంచిపోషించిన తాలిబన్లే ఇప్పుడు పాక్‌ను కాటేసేందుకు సిద్ధమయ్యారు.

# విమానం టైరులో మృతదేహం

**కబురు న్యూస్, డెస్క్ : డిసెంబర్ 26**




విమానాశ్రయంలో ల్యాండ్ అయిన ఒక విమానం టైరులో మృతదేహం కనిపించింది. విమానం టైరు లో వ్యక్తి మృతదేహం కనిపించడం కలకలం రేపింది. హవాయి ద్వీపంలోని కహులుయీ విమానాశ్రయంలో ల్యాండ్ అయిన యునైటెడ్ ఎయిర్‌లైన్స్ విమానం టైరులో అధికారులు ఈ మృతదేహాన్ని గుర్తించారు. అమెరికాలో షికాగోలోని ఓహే అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి ఇది వచ్చింది. అయితే ఈ మృతదేహం దానిలోకి ఎలా వచ్చిందనే అంశంపై అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. "విమానం బయటి నుంచి మాత్రమే ఎవరైనా వీల్ వెల్‌లోకి వెళ్లగలరు. అయితే, ఆ వ్యక్తి అక్కడకు ఎలా చేరాడనేది తెలియాల్సి ఉంది" అని ఎయిర్‌లైన్స్ ప్రతినిధి వెల్లడించారు. అలాగే మృతుడి వివరాలను ఆరా తీస్తున్నారు. చట్టవిరుద్ధంగా ప్రయాణించడానికి ప్రయత్నించే వ్యక్తులు ఎవరికీ కనిపించకుండా ఉండేందుకు ఈ తరహా రిస్క్ చేస్తుంటారు. ఇలాంటి ప్రయత్నాలు చేసిన వారు సజీవంగా బయటపడే అవకాశాలు చాలా తక్కువ. వీల్ వెల్ ఇరుకుగా ఉండటంతో ల్యాండింగ్ గేర్ వెనక్కి తిప్పినప్పుడు వీరు మరణించడానికి ఆస్కారం ఉంటుంది. గత సంవత్సరం ఓ వ్యక్తి మాత్రం ఇలాంటి పరిస్థితి నుంచి అనూహ్యంగా బతికిబయటపడ్డాడు. విమానంలోని అండర్ క్యారేజ్ బేలో ప్రయాణించిన ఆ వ్యక్తిని విమానం సిబ్బంది సజీవంగా గుర్తించారు. నాడు ఫ్రాన్స్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది.

# సిరియా టార్టస్ ప్రావిన్స్‌లో ఘర్షణలు.. 17 మంది మృతి

**కబురు న్యూస్, డెస్క్ : డిసెంబర్ 26**



సిరియా మాజీ అధ్యక్షుడు బషర్ అల్ అసద్ పాలనలో అకృత్యాలకు పాల్పడిన ఓ అధికారిని అరెస్టు చేసేందుకు రెబల్స్ యత్నించగా తీవ్ర స్థాయిలో ఘర్షణలు చోటు చేసుకొన్నాయి.

సిరియా మాజీ అధ్యక్షుడు బషర్-అల్-అసద్ ప్రభుత్వంలోని ఓ అధికారిని అరెస్టు చేసేందుకు రెబల్స్ ప్రయత్నించగా.. ఘర్షణలు చెలరేగాయి. దీంతో 17 మంది మృతిచెందారు. ఈ విషయాన్ని సిరియన్ అబ్జర్వేటరీ ఫర్ హ్యూమన్ రైట్స్ పేర్కొంది.'గత అసద్ ప్రభుత్వంలో సైనిక న్యాయ విభాగం డైరెక్టర్, ఫీల్డ్ కోర్ట్ చీఫ్‌గా ఓ వ్యక్తి బాధ్యతలు నిర్వహించాడు. ఆ సమయంలో వేలమంది ఖైదీలకు అన్యాయంగా మరణశిక్ష విధించాడనే ఆరోపణలున్నాయి. సదరు అధికారిని అరెస్టు చేసేందుకు బలగాలు ప్రయత్నించాయి. ఈ క్రమంలో టార్టస్ ప్రావిన్స్ సహా పలు చోట్ల ఘర్షణలు జరిగాయి. దీంతో కొత్త ప్రభుత్వంలోని జనరల్ సెక్యూరిటీ ఫోర్సెస్‌లో 14 మంది, ఖిర్బెత్‌లో ముగ్గురు సాయుధులు మృతి చెందారు' అని సిరియన్ అబ్జర్వేటరీ ఫర్ హ్యూమన్ రైట్స్ సంస్థ తెలిపింది.2011లో నాటి అధ్యక్షుడు అసద్‌కు వ్యతిరేకంగా ప్రజలు వీధుల్లోకి వచ్చారు. ఈ ఉద్యమాన్ని అణచివేయడానికి ఆయన ప్రయత్నించడంతో అంతర్యుద్ధం ప్రారంభమైంది. ప్రభుత్వ దళాలు.. తిరుగుబాటుదారుల మధ్య జరిగిన ఈ పోరులో 6 లక్షల మందికి పైగా చనిపోయారు. రష్యా, ఇరాన్‌ల అండతో సిరియాలోని మెజారిటీ ప్రాంతాలపై అసద్ ఇన్నాళ్లూ పట్టు నిలుపుకొన్నారు. అయితే, తిరుగుబాటుదారులు తాజాగా మెరుపువేగంతో సిరియాను ఆక్రమించుకున్నారు. దీంతో అసద్ తన కుటుంబంతో సహా రష్యాకు పారిపోయారు.

# కజఖ్‌స్థాన్‌లో కూలిన విమానం 38 మంది దుర్మరణం

**కబురు న్యూస్, డెస్క్ : డిసెంబర్ 26**

కజఖ్‌స్థాన్‌లో ఘోర విమాన ప్రమాదం చోటుచేసుకుంది. 67 మందితో ప్రయాణిస్తున్న లోహవిహంగం అక్కడి అక్టావ్ నగర సమీపంలో బుధవారం కూలిపోయింది. ఈ దుర్ఘటనలో 38 మంది మృత్యువాతపడ్డారు. 29 మంది గాయాలతో బయటపడ్డారు.

## 29 మందికి గాయాలు

## పక్షి ఢీకొట్టడంతో అత్యవసర ల్యాండింగ్ చేస్తుండగా దుర్ఘటన



మాస్కో: కజఖ్‌స్థాన్‌లో ఘోర విమాన ప్రమాదం చోటుచేసుకుంది. 67 మందితో ప్రయాణిస్తున్న లోహవిహంగం అక్కడి అక్టావ్ నగర సమీపంలో బుధవారం కూలిపోయింది. ఈ దుర్ఘటనలో 38 మంది మృత్యువాతపడ్డారు. 29 మంది గాయాలతో బయటపడ్డారు. వారు ప్రస్తుతం ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉంది. క్షతగాత్రుల్లో ఇద్దరు చిన్నారులు కూడా ఉన్నారు. ఇద్దరు పైలట్లూ ప్రమాదంలో దుర్మరణం పాలయ్యారు. అజర్‌బైజాన్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన ఎంబ్రాయెర్-190 విమానం.. అజర్‌బైజాన్ రాజధాని బాకు నుంచి రష్యాలోని గ్రోజ్నీ నగరానికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. విమానాన్ని పక్షి ఢీకొట్టడమే ఈ దుర్ఘటనకు కారణమని ప్రాథమికంగా తెలుస్తోంది. పక్షి ఢీకొట్టిన తర్వాత అత్యవసర పరిస్థితి తలెత్తడంతో.. విమానాన్ని అక్టావ్‌కు దారి మళ్లించి అత్యవసరంగా ల్యాండింగ్ చేయాలని పైలట్లు భావించారని రష్యా పౌర విమానయాన ప్రాధికార సంస్థ 'రొసావియాత్సియా' తెలిపింది. అత్యవసర ల్యాండింగ్ క్రమంలో విమానం నియంత్రణ కోల్పోయింది. అక్టావ్‌కు 3 కిలోమీటర్ల దూరంలో ఏటవాలుగా కిందకు దిగి, నేలను బలంగా ఢీకొట్టింది. దీంతో విమానం ముక్కలై.. మంటలు చెలరేగాయి. ప్రమాదం తాలూకు వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. విమాన శకలాల నుంచి సహచర ప్రయాణికులను కొందరు దూరంగా లాగుతుండటం కూడా వాటిలో కనిపించింది.

## అజర్‌బైజాన్ పౌరులు 42 మంది

ప్రమాద సమయంలో విమానంలో 62 మంది ప్రయాణికులు, ఐదుగురు సిబ్బంది ఉన్నారు. వీరిలో 42 మంది అజర్‌బైజాన్ పౌరులు కాగా, 16 మంది రష్యా, ఆరుగురు కజఖ్‌స్థాన్, ముగ్గురు కిర్గిజ్‌స్థాన్ పౌరులు ఉన్నట్లు నిర్ధారణ అయింది. సోవియట్ యూనియన్‌లో ఒకప్పుడు భాగంగా ఉన్న దేశాల నేతల సమావేశంలో పాల్గొనేందుకు రష్యాలోని సెయింట్ పీటర్స్‌బర్గ్‌కు బయలుదేరిన అజర్‌బైజాన్ అధ్యక్షుడు ఇల్హామ్ అలియేవ్ విమాన ప్రమాదం గురించి తెలియగానే స్వదేశానికి తిరిగొచ్చారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలియేవ్‌తో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఫోన్‌లో మాట్లాడారు. దుర్ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మరోవైపు-ప్రమాదానికి ముందు ఎంబ్రాయెర్-190 విమానం జీపీఎస్ జామింగ్‌తో తీవ్రంగా ఇబ్బందిపడిందని, దానివల్ల ఏడీఎస్-బి డేటా ప్రసారంలో సమస్యలు తలెత్తాయని 'ఫ్లైట్‌రాడార్24.కామ్' తెలిపింది. విమానాల ప్రయాణ మార్గాలను తెలుసుకునేందుకు ఏడీఎస్-బి డేటా ఉపయోగపడుతుందని గుర్తుచేసింది. గతంలో పలు విమానాల జీపీఎస్ ప్రసారాన్ని జామ్ చేసినట్లు రష్యాపై ఆరోపణలు ఉన్నాయి.

# మీ వల్లే జాప్యం.. కాదు మీ వల్లే

**కబురు న్యూస్, డెస్క్ : డిసెంబర్ 26**

ఇజ్రాయెల్, హమాస్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కోసం జరుగుతున్న చర్చలు సుదీర్ఘంగా సాగుతున్న నేపథ్యంలో ఇరు వర్గాలూ తాజాగా స్పందించాయి.

## కాల్పుల విరమణ ఒప్పందంపై ఇజ్రాయెల్, హమాస్ పరస్పర ఆరోపణలు

జెరూసలెం: ఇజ్రాయెల్, హమాస్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కోసం జరుగుతున్న చర్చలు సుదీర్ఘంగా సాగుతున్న నేపథ్యంలో ఇరు వర్గాలూ తాజాగా స్పందించాయి. ఒప్పందం జాప్యమవుతుండటానికి మీరంటే మీరే కారణమంటూ పరస్పరం ఆరోపణలు గుప్పించుకున్నాయి. ప్రస్తుత చర్చలు విజయవంతంగా ముగియబోతున్న తరుణంలో ఇజ్రాయెల్ కొత్త షరతులను తెరమీదకు తీసుకొచ్చిందని హమాస్ బుధవారం ఆరోపించింది. గాజా నుంచి బలగాల ఉపసంహరణ, ఖైదీల అప్పగింత, గాజాను వీడిన స్థానికులు వెనక్కి రావడం వంటి అంశాల్లో మెలికలు పెడుతోందని పేర్కొంది. మరోవైపు ఇజ్రాయెల్ మాత్రం.. హమాస్ నేతలే మాట మీద నిలబడటం లేదని ఆరోపించింది. ముందుగా అంగీకరించిన షరతులపై ప్రస్తుతం వారు వెనక్కి తగ్గుతున్నారని విమర్శించింది. అయితే కాల్పుల విరమణ ఒప్పందం కోసం తమ చర్చలు కొనసాగుతూనే ఉన్నాయని ఇరు వర్గాలూ స్పష్టం చేశాయి.

# 21 రోజుల్లో రూ.1705 కోట్లు కలెక్ట్ చేసిన తొలి భారతీయ చిత్రం ఇండియన్ బ్లాక్‌బస్టర్ 'పుష్ప-2'

కబురు సినిమా డిసెంబర్ 26..

ఇండియా మొత్తం పుష్ప-2 రికార్డుల మోత.. ఇండియన్ బాక్సాఫీస్‌పై పుష్పరాజ్ రూల్..కంటిన్యూ డిసెంబరు 4న ప్రీమియర్స్ షో నుంచే ఇండియన్ బాక్సాఫీస్‌పై మొదలైన పుష్పరాజ్ రూల్.. రోజు రోజుకి అత్యధిక కలెక్షన్లతో కొనసాగుతోంది. ఐకాన్ స్టార్ నట విశ్వరూపం బ్రిలియంట్ అండ్ జీనియస్ డైరెక్టర్ సుకుమార్ అత్యద్భుతమైన టేకింగ్..మెస్మరైజింగ్ కథ కథనాలు వెరసి.. పుష్ప-2 ది రూల్ బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల సునామి, సరికొత్త రికార్డుల మోత.. ఇండియన్ సినీ చరిత్రలో పుష్ప-2 సరికొత్త అధ్యాయం క్రియేట్ చేస్తోంది. ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్, బ్రిలియంట్ దర్శకుడు సుకుమార్‌ల పుష్ప-2 ది రూల్.. చిత్రం ఇండియన్ బాక్సాఫీస్‌పై సరికొత్త రికార్డులను క్రియేట్ చేస్తోంది. ఈ సన్సేషన్ కాంబినేషన్‌లో అత్యున్నత నిర్మాణ సంస్థ మైత్రీ మూవీమేకర్స్ సుకుమార్ రైటింగ్ సంస్థతో కలిసి ఈ ఇండియన్ బిగ్గెస్ట్ బ్లాక్‌బస్టర్ సినిమాను నిర్మించింది. విడుదలకు ముందే ప్రీరిలీజ్ బిజినెస్‌లో ఇండియాలో సరికొత్త రికార్డును నెలకొల్పిన ఈ చిత్రం సినిమా విడుదల రోజు ప్రీమియర్‌స్ నుంచే సన్సేషనల్ బ్లాకబస్టర్ అందుకుంది. అల్లు అర్జున్ నట విశ్వరూపంకు, సుకుమార్ వరల్డ్ క్లాస్ టేకింగ్.. ప్రపంచ సినీ ప్రేమికులు ఫిదా అయిపోయారు. ముఖ్యంగా ఇండియాలో ఈ చిత్రం సృష్టించిన రికార్డుల పరంపరకు ఆకాశమే హద్దుగా ఉంది. సినిమా తొలి రోజు నుంచే కంటిన్యూగా వసూళ్లలో వరుసగా ఇండియా ఆల్‌టైమ్ రికార్డులు సృష్టించిన ఈ చిత్రం తాజాగా 21 రోజుల్లో రూ.1705 కోట్ల రూపాయాలు సాధించి ఇండియన్ సినిమా చరిత్రలోనే అత్యంత వేగవంతగా రూ.1700 కోట్లు కలెక్ట్ చేసిన తొలి చిత్రంగా సరికొత్త రికార్డును నెలకొల్పింది.కేవలం 21 రోజుల్లోనే రూ.1705 కోట్లు వసూలు చేసిన తొలి భారతీయ చిత్రంగా 'పుష్ప-2' ది రూల్ బాక్సాఫీస్‌పై సరికొత్త అధ్యాయాన్ని క్రియేట్ చేసింది. ప్రతి భాషలో సునామీలా దూసుకపోతున్న పుష్ప-2 ముఖ్యంగా బాలీవుడ్‌లో తన జైత్రయాత్రను కొనసాగిస్తోంది. బాలీవుడ్‌లో ఇప్పటి వరకు రూ. 700 కోట్లకు పైగా కలెక్ట్ చేసి వందేళ్ల బాలీవుడ్ చరిత్రలోనే సరికొత్త రికార్డులను క్రియేట్ చేస్తోంది. ఒక రికార్డు ప్రకటించే లోపే మరో కొత్త రికార్డును పుష్ప-2 సాధిస్తుండటం యావత్ భారతీయ సినీ పరిశ్రమను సంభ్రమశ్చర్యాలకు గురిచేస్తుంది. రష్మిక మందన్నా నాయికగా నటించిన ఈ చిత్రానికి దేవి శ్రీ ప్రసాద్ అద్భుతమైన బాణీలను అందించాడు. కూబా ఫోటోగ్రఫీ సినిమాకు వన్నెతెచ్చింది. ఈ చిత్రం సాధించిన, సాధిస్తున్న వసూళ్లతో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ఇండియా నెంబర్‌వన్ హీరోగా అందరూ కొనియాడుతున్నారు. దర్శకుడు సుకుమార్ కూడా భారతదేశం గర్వించదగ్గ దర్శకుడిగా టాప్ పొజిషన్‌లో ఉన్నాడు. ఆయన దర్శకత్వ ప్రతిభకు అంతర్జాతీయంగా ప్రశంసల వర్షం కురుస్తోంది.




# అతిథిగా దీపిక?

కబురు సినిమా డిసెంబర్ 26..

'బ్రహ్మాస్త్ర'లో ప్రేమికులుగా కనిపించి మెప్పించిన బాలీవుడ్ జంట రణ్‌బీర్ కపూర్, అలియా భట్.. ఇప్పుడు 'లవ్ అండ్ వార్' చిత్రంతో మరోసారి ప్రేమ పక్షుల్లా అలరించడానికి సన్నద్ధమవుతున్నారు. వీరిద్దరు జంటగా నటిస్తున్న ఈ చిత్రాన్ని ప్రముఖ దర్శకుడు సంజయ్ లీలా భన్సాలీ తెరకెక్కిస్తున్నారు. విక్కీ కౌశల్ కీలక పాత్ర పోషిస్తున్నారు. తాజాగా ఈ చిత్రంలో దీపికా పదుకొణె అతిథి పాత్రలో మెరవనున్నట్లు తెలుస్తోంది. "రామ్-లీలా', 'పద్మావత్', 'బాజీరావ్ మస్తానీ' లాంటి బ్లాక్‌బస్టర్ చిత్రాల్లో భన్సాలీతో కలిసి పనిచేసింది దీపిక . ఇప్పుడీమె 'లవ్ అండ్ వార్'లో ఓ ప్రత్యేక పాత్రలో కనువిందు చేయనుంది. భావోద్వేగాలే కథాంశంగా తీర్చిదిద్దుతున్న ఈ చిత్రానికి దీపిక ప్రధాన ఆకర్షణగా కనిపించనుంద"ని భన్సాలీ సన్నిహిత వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ శరవేగంగా జరుగుతోంది. వచ్చే ఏడాది క్రిస్మస్‌కు విడుదల కానుందీ సినిమా.



# దూరదర్శిని సినిమా చూసిన అందరూ ఇది నా కథ అనుకుంటారు: హీరో సువిక్షిత్

కబురు సినిమా డిసెంబర్ 26..





సువిక్షిత్ బొజ్జ, గీతిక రతన్ జంటగా నటిస్తున్న చిత్రం 'దూరదర్శిని'. 'కలిపింది ఇద్దరిని' అనేది ఉపశీర్షిక. కార్తికేయ కొమ్మి దర్శకుడు. వారాహ మూవీ మేకర్స్ పతాకంపై బి.సాయి ప్రతాప్ రెడ్డి, జయ శంకర్ రెడ్డి నిర్మిస్తున్న ఈ చిత్రం ప్రస్తుతం నిర్మాణానంతర పనులను జరుపుకుంటోంది. 1990వ నేపథ్యంలో అందరి హృదయాలను హత్తుకునే ప్రేమకథగా రూపొందుతున్న ఈ చిత్రం టైటిల్ టీజర్‌ను గురువారం ప్రముఖ సంగీత దర్శకుడు ఆర్‌పీ పట్నాయక్ విడుదల చేశారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆర్‌పీ పట్నాయక్ మాట్లాడుతూ " ఈ చిత్ర కథానాయకుడు చాలా కాలంగా తెలుసు. జెమిని సురేష్ ఈ సినిమా గురించి చాలా చెప్పాడు. ఈ సినిమా తప్పకుండా విజయం సాధిస్తుందని చెప్పే వాడు. ఈ సినిమాకు చాలా పాజిటివ్ వైబ్స్ ఉన్నాయి. ఈ సినిమా అందరిని 90వ దశకంలోకి తీసుకెళ్లి మీ జ్ఞాపకాల్ని గుర్తుకు తెస్తుంది. అందరికి వాళ్ల వాళ్ల ప్రేమకథలు కూడా గుర్తుకు వస్తాయి. ఈ సినిమా విజయం సాధించి టీమ్ అందరికి మంచి గుర్తింపు తీసుకరావాలి' అన్నారు.జెమిని సురేష్ మాట్లాడుతూ " సినిమా పరిశ్రమలో స్థిరపడాలనే సంకల్పంతో సువిక్షిత్ ఈ సినిమా తీశాడు. ఈ చిత్రం కోసం ఎంతో కష్టపడ్డాడు. 90వ దశకంలోని పూర్తి డిటైల్డ్‌గా దర్శకుడు సినిమాను తెరకెక్కించాడు. ఈ సినిమా అందరిని మళ్లీ మీ చిన్ననాటి గోల్డెన్‌డేస్‌కు తీసుకవెళుతుంది. చాలా రోజుల తరువాత నాకు ఈ చిత్రంలో మంచి పాత్ర దొరికింది. దూరదర్శిని సినిమా నటుడిగా నాకు ఓ ప్రత్యేక సినిమాగా ఉంటుంది' అన్నారు. గీతిక మాట్లాడుతూ " దూరదర్శిని సినిమా చాలా మంచి చిత్రం. తప్పకుండా అందరికి తమ మరపురాని రోజులను గుర్తుకు తెస్తుంది. నాకు ఈ చిత్రంలో అవకాశం వచ్చినందుకు ఎంతో సంతోషపడుతున్నాను. ఈ సినిమాలో దూరదర్శిని వాణి, హరిల ప్రేమను ఎలా కలిపింది అనేది ఆసక్తికరంగా ఉంటుంది' అన్నారు. సువిక్షిత్ మాట్లాడుతూ " 1990వ నేపథ్యంలో నడిచే కథ. అందరికి కనెక్ట్ అయ్యే కథ ఇది. బ్యాక్‌డ్రాప్‌కు తగ్గ నటీనటులతో, లోకేషన్స్‌తో ఎంతో సహజంగా తెరకెక్కించిన సినిమా ఇది. ఈ సినిమా కోసం అందరం ఎంతో రీసెర్చ్ చేసి ఎంతో డిటైల్డ్‌గా దర్శకుడు చిత్రాన్ని రూపొందించాడు. ఈ సినిమాలో ఉన్న ఎమోషనే ఈ చిత్రంలోని ప్లస్ పాయింట్. సినిమా చూసిన ప్రతి ఒక్కరు ఇది నా కథ అనుకుంటారు. అందరూ ఎంతోగా కనెక్ట్ అవుతారు. తప్పకుండా చిత్రాన్ని అందరూ ఎంతో బాగా ఎంజాయ్ చేస్తారు" అన్నారు. ఈ సమావేశంలో దర్శకుడు కార్తియక కొమ్మి, తిరుపతి రెడ్డి, నారాయణ, కొరియోగ్రాఫర్ సునీల్ పొన్నం, బాలారాజు, తేజ, పాండు, జెమిని సురేష్, గీతిక, డీఓపీ సతీష్, తదితరులు పాల్గొన్నారు.నటీనటులు: సువిక్షిత్ బొజ్జ, గీతిక రతన్, జెమిని సురేష్, లావణ్య రెడ్డి, కిట్టయ్య తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: ఆనంద్ గుర్రాన,

Printed & Published and owned by K. Shiva Kumar Goud, Printing at Srinika Printers, Railway Kaman Track, Sony Function Haal Road, Nizamabd.(TS). Editor: K. Shiva Kumar Goud. Registration No. APTEL/1999/00110/, kaburueveningdaily9106@gmail.com